
నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 17 • పేజీలు : 8 • గురువారం 17 అక్టోబరు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


- ఉద్యోగాల కల్పనపై ఏపీ ప్రభుత్వం ఫోకస్
- కొత్త ఎంఎస్ఎంఈ పాలసీకి ప్రభుత్వం ఆమోదం
- చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు సుముఖం
- క్లీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలకు ఆమోదం
- ఎపి కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం
- థింక్ గ్లోబల్లీ, యాక్ట్ గ్లోబల్లీ నినాదంతో ముందుకు
- ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు అమల్లో ఉన్న క్లీన్ ఎనర్జీ విధానాలను ఎపిలోనూ అమలు చేయాలి
- త్వరలోనే.. స్కిల్ సెన్సెస్ కూడా చేపట్టే అవకాశాలు



# ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పాలసీలు

## ఎపి కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

**అమరావతి,అక్టోబరు 16 (ఆంధ్రపత్రిక):** సంవత్సరానికి 20 లక్షల ఉద్యోగులు ఇస్తామన్నది.. ఏపీ కూటమి ప్రభుత్వ ఉమ్మడి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ హామీల్లో ఒకటి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4 నెలలు అయిపోవడంతో.. ఉద్యోగాల సంగతేంటి అని యువత ప్రశ్నించడం మొదలుపెట్టింది. దాంతో అలర్ట్ అయిన ప్రభుత్వం ఉద్యోగాల కల్పనపై ఎక్కువ ఫోకస్ పెడుతోంది. అందులో భాగంగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో.. దీనిపైనే ప్రధానంగా చర్చించింది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మిగతా 7లో

# ఇజ్రాయెల్ మరోసారి దాడులు

- లెబనాన్‌పై అర్ధరాత్రి ఇజ్రాయెల్ వైమానిక దాడులు
- ఈ దాడుల్లో మేయర్ అహ్మద్ కహిల్ మృతి
- మేయర్ సహా మరో 15 మంది మృతి..
- శిథిలాల నుంచి 15 మృతదేహాలను వెలికి తీశాం
- ఇంకా కొనసాగుతున్న సహాయక చర్యలు..
- తక్షణమే ఐరాస దళాలు వైదొలగాలని డిమాండ్
- 250 మంది హెజ్బుల్లా ఫైటర్లు మరణించినట్లు వెల్లడి



**లెబనాన్,అక్టోబరు 16 :** లెబనాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి భీకరదాడులు కొనసాగించింది. దక్షిణ లెబనాన్‌లోని నబాటీహ్‌లోని మునిసిపాలిటీ భవనాలపై మంగళవారం అర్ధరాత్రి ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో మేయర్ అహ్మద్ కహిల్ మిగతా 7లో

# ఢిల్లీలో తీవ్ర వాయుకాలుష్యం..

- పంజాబ్,హర్యానా ప్రభుత్వాలపై సుప్రీం సీరియస్



**న్యూఢిల్లీ,అక్టోబరు 16 :** దేశ రాజధాని ఢిల్లీలో రోజు రోజుకీ వాయు కాలుష్యం పెరిగిపోతోంది. ముఖ్యంగా చలికాలంలో ఎయిర్ క్వాలిటీ లెవెల్స్ దారుణ స్థితికి పడిపోతున్నాయి. ఈ సమస్యపై సుప్రీం కోర్టు బుధవారం సీరియస్ అయింది. రాజధానిలో గాలి మిగతా 7లో

# కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

- జైల్లో నన్ను చంపేందుకు బీజేపీ కుట్ర..
- పదేళ్లుగా ఢిల్లీ అభివృద్ధి పనులను నిలిపివేసిన బీజేపీ




**న్యూఢిల్లీ,అక్టోబరు 16 :** తీహార్ జైల్లో తనను చంపేందుకు బీజేపీ కుట్ర చేసిందని మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత కేజ్రీవాల్ ఆరోపణలు చేశారు. పార్టీ ప్రజా ప్రచార కార్యక్రమంలో భాగంగా జరిగిన ర్యాలీలో కేజ్రీవాల్ ప్రసంగించారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ మిగతా 7లో

# 3 రోజుల్లో 12 ఘటనలు

- విమానాలకు బాంబు బెదిరింపులు..




**న్యూఢిల్లీ,అక్టోబరు 16 :** భారత్‌కు చెందిన పలు విమానాలకు బాంబు బెదిరింపుల ఘటనలు కలకలం రేపుతున్నాయి. మూడు రోజులుగా 12 విమాన సర్వీసులకు ఈ తరహా బెదిరింపులు వచ్చాయి. తాజాగా ఆకాశ, ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానాలకు మిగతా 7లో

# అందుబాటులోకి నూతన మద్య విధానం..

- పలు బ్రాండ్ల మందు అందుబాటులోకి .. - హర్షం వ్యక్తం చేస్తున్న మందుప్రియులు



**అమరావతి,అక్టోబరు 16 (ఆంధ్రపత్రిక):** ఏపీలో మందుబాబులు ఎన్నాళ్లనుంచో కొనసాగుతున్న ఎదురు చూపులకు తెరపడింది. నూతన మద్యం పాలసీ అమలులోకి రావటంతో కొన్ని ఉద్రిక్త పరిస్థితుల తర్వాత కొత్తగా ప్రైవేటు వ్యక్తులు వేలంలో దక్కించుకున్న లిక్కర్ షాపులు మిగతా 7లో




# సొంత రాష్ట్రాల్లోనే రిపోర్ట్ చేయాలి

- హైకోర్టులోనూ ఐఏఎస్‌లకు చుక్కెదురు..
- కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాల్సిందే..
- ఐఏఎస్ అధికారులకు హైకోర్టు ఆదేశాలు జారీ

**హైదరాబాద్,అక్టోబరు 16 (ఆంధ్రపత్రిక):** అనుకున్నదే అయ్యింది. తెలంగాణలోనే పనిచేస్తామంటూ పట్టుబట్టిన మిగతా 7లో

# ఉచిత ఇసుక విధానంపై ఫిర్యాదులు..





- ఉచిత ఇసుక లక్ష్యం దెబ్బతినరాదు.. - ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావద్దు - సామాన్యులకు భారం కాకుండా చూడాలి
- మంత్రులకు సిఎం చంద్రబాబు వార్నింగ్

**అమరావతి,అక్టోబర్ 16 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత ఇసుక విధానం లక్ష్యం నెరవేరాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులకు స్పష్టంచేశారు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టినా ఇసుక పొందడంలో ఇబ్బందులు పడటంతో మిగతా 7లో

# పాక్‌కు జయశంకర్ చురకలు



- రెండు దేశాల సంబంధాల్లో పీటముడి
- రెండు దేశాల మధ్య సంబంధాలు ఎందుకు దెబ్బతిన్నాయో ఆత్మపరిశీలన చేసుకోవాలి

**ఇస్లామాబాద్,అక్టోబరు 16 :** పాకిస్థాన్‌లో జరుగుతోన్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో మాట్లాడిన భారత మిగతా 7లో

# రైతులకు దీపావళి కానుక

- రబీ సీజన్‌లో పంటల కనీస మద్దతు ధర పెంపు
- కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు
- కేంద్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు..
- కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్



**న్యూఢిల్లీ,అక్టోబరు 16 :** మోడీ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక ప్రకటనలు చేశారు. ఒకవైపు కేంద్ర ఉద్యోగులకు 3 శాతం మిగతా 7లో

# సూపర్ సిక్స్ హామీలు అమలు చేయరా?





- మోదీజీ ఎపికి ఇచ్చిన హామీలలో ఒకటి అయిన నెరవేర్చరా..
- ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం
- డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం
- విశాఖ స్టీల్‌ప్లాంట్,పోలవరం ప్రాజెక్టులకు ఏ దిక్కు లేదు..
- ప్రియమైన లోకేష్ అంటూనే.. వైఎస్ షర్మిల చురకలు

**అమరావతి, అక్టోబరు 16 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపైన ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఇటీవల కాలంలో వరుసగా విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. ఏపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మిగతా 7లో

# టిడిపి కార్యాలయంపై దాడి కేసు..



- టిడిపి కార్యాలయంపై దాడి కేసులో కీలక మలుపు
- సజ్జలకు మంగళగిరి పోలీసులు నోటీసులు
- నేడు విచారణకు హాజరుకావాలని ఆదేశాలు
- ఈ కేసు దర్యాప్తును సీఐడీ ఎప్పుడు తీసుకుంటుందో..?

**అమరావతి,అక్టోబరు 16 (ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసు కీలక మలుపు తిరిగింది. ఇన్ని మిగతా 7లో



# తీరం వైపు దూసుకొస్తున్న వాయుగుండం

- దక్షిణ కోస్తా,రాయలసీమలో అతి భారీ వర్షాలు
- నెల్లూరు-చెన్నై తీరం వైపు దూసుకొస్తోన్న వాయుగుండం
- ఎపిలో పలు జిల్లాలకు ఆకస్మిక వరద ముప్పు
- ఎపిలోని పలు జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్స్ హెచ్చరిక
- లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అమరావతి,అక్టోబరు 16 (ఆంధ్రపత్రిక):** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం 15 కి.మీ వేగంతో దూసు కొస్తోంది. దీని ప్రభావంతో ఇప్పటికే దక్షిణకోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైకి 280 కిలోమీటర్లు, పుదుచ్చేరికి 320 కిలో మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# వలసల గుణపాఠం

యూరప్‌ను వలసలు చుట్టుముట్టేస్తున్నాయి.ఈ ఖండంలోని చాలా దేశాలు విలవిలలాడిపోతున్నాయి.ప్రభుత్వాలు కూలిపోతున్నాయి.అల్లర్లు,నేరాలు,ఘోరాలు,అశాంతిఆ దేశాలను అల్లకల్లోలం చేస్తున్నాయి.వీటికి పరిష్కారం లభించకపోగా,మరింత రగిలే ప్రమాద ఘంటికలే వినిపిస్తున్నాయి.వలసలు ఏ ఖండానికి,ఏ దేశానికి కొత్తకాదు.ఇతర దేశాల నుంచి అక్రమంగా వలస వచ్చినవారితోనూ,సక్రమంగా వలస వచ్చినవారితోనూ సమస్యలు పెరుగుతూనే వున్నాయి. భారతదేశం కూడా అందుకు మినహాయింపు కాదు. ప్రస్తుత అంశం యూరప్ విషయానికి వస్తే,వలసలు ప్రబలి,రోజుకొకరకమైనదుర్వార్త అక్కడి నుంచి వినాల్సివస్తోంది.ఇప్పటికే ఫ్రాన్స్ లోఅల్లర్లు ఆకాశాన్ని అంటుతున్నాయి. నెదర్లాండ్‌లో ప్రభుత్వమే కూలిపోయింది.స్వీడన్ లో ఘర్షణలు లేని రోజంటూ లేదు. స్విట్జర్లాండ్‌లో అశాంతి రాజ్యమేలుతోంది.బెల్జియం,జర్మనీలో అల్లర్లు,నేరాలు ఘోరాలకు అదుపేలేదు.మానవతా దృక్పథంతోశరణు ఇచ్చినందుకుయూరప్ మొత్తంమూల్యం చెల్లించాల్సి వస్తోంది.శరణుకోరి ఆ యా దేశాలలో ప్రవేశించినవారి సంఖ్య కోట్లకు చేరుకుంది.వీరంతామిగిలిన సామాజిక సమస్యలనుసృష్టించడమే గాక, రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారు.ప్రభుత్వాలమనుగడే ప్రశ్నార్థకమవుతోంది. యుద్ధాలు, అంతర్యుద్ధాల కారణంతో యుగొస్లావియా, ఉక్రెయిన్,సిరియా,ఆఫ్ఘనిస్థాన్‌మొదలైన దేశాలలో బాధపడేవారుయూరప్ దేశాల వైపు వస్తున్నారు.అతి ప్రమాదకరమైన విధానాల్లోసముద్ర ప్రయాణాలు చేస్తూ, కొందరు ప్రాణాలు కూడా కోల్పోతున్నారు.ముఖ్యంగా 2015లో వలసలు పెద్దఎత్తున పోటెత్తాయి.ఆ సంవత్సరాన్ని'వలసల సంవత్సరం'గా అభివర్ణించారు.2007-2011మధ్య కూడా వలసలు పెద్ద సంఖ్యలోనేజరిగాయి.ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదం పెరగడం కూడా వలసలపైనకీలక ప్రభావం చూపించింది,ఇంకా చూపిస్తూనే వుంది. 2022నాటికి వలసవచ్చిన జనాభా చూస్తే,జర్మనీలో 10.9మిలియన్లు,స్పెయిన్ లో 5.4 మిలియన్లు,ఫ్రాన్స్ లో 5.3మిలియన్లు,ఇటలీలో5మిలియన్లు ఉన్నట్లు సమాచారం. ఒక్క 2022లోనే యూరోపియన్ యూనియన్ లో ఆశ్రమం కోరిన వారి సంఖ్య 6,32,430. అందులోఆమోదం పొందిన వారి సంఖ్య3.10 లక్షలు.ఇన్నేళ్ల పాటు వచ్చినవారు, వస్తున్నవారిలో అధికారికంగా కంటే అనధికారికంగావచ్చిన వారి సంఖ్య అంచనాలకు మించి వుంటుంది.లక్షల్లో వలసవస్తున్న వీరిని కొన్ని దేశాలు అడ్డుకుంటున్నాయి.జర్మనీ వంటి కొన్ని దేశాలు మాత్రం ఆదుకుంటున్నాయి.పశ్చిమాసియా,దక్షిణాసియా,ఆఫ్రికా నుంచిపెద్ద సంఖ్యలో వలసలు జరిగాయి.అరబ్ విప్లవం తర్వాత టునీసియా, లిబియా, ఈజిప్ట్,యెమెన్, అల్జీరియా వంటి దేశాల నుంచివలసలు వెల్లువెత్తాయి.చట్టవిరుద్ధంగా ప్రవేశించినవారిలో ఎక్కువమంది గ్రీస్ ద్వారా వెళ్లినట్లు తెలుస్తోంది.వలసల ప్రభావం ఆర్థిక, సామాజిక,రాజకీయ వ్యవస్థలపైపడుతోంది.నివాసం,ఉపాధి కల్పించడం ప్రభుత్వాలకు పెనుసమస్యగా మారింది.వివిధ సమాజాల మధ్య సాంస్కృతిక ప్రయాణం పెద్దసవాల్ విసురుతోంది.ప్రస్తుతం యూరప్ లో ప్రముఖంగా కనిపిస్తున్న ఈ జాఢ్యం మిగిలిన ఖండాలలోనూ రేపోమాపో శృతిమించకపోదు.భిన్న సంస్కృతులకు,మతాలకు నిలయమై, అనేక దాడులకు ఆలవాలమై,ప్రపంచంలోనేఅతిపెద్ద దేశంగా అవతరిస్తున్న భారతదేశం వలసల విషయంలో,ముఖ్యంగా మిగిలిన దేశాల నుంచి అక్రమంగా చొరబడిన వారి విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి.యూరప్ వలసల అంశంపై ప్రపంచ దేశాధినేతలు దృష్టి పెట్టాలి.ఆ యా దేశాల అంతర్గత సమస్యలను అరికట్టడంలోనూ,మతోన్మాద ఉగ్రవాదం ప్రబలకుండాచూడడంలోనూ అందరూ కలిసి సాగాలి.యూరప్ అనుభవాలు మిగిలిన ఖండాలకు పెద్దగుణపాఠం!

# గుదిబండగా ఎన్నికల హామీలు..

ఎన్నికల్లో వాగ్దానాలు చేయడం ఎంత సులువో..వాటిని అమలు చేయడం అంత కష్టం అని సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పుడిప్పుడే తెలిసొస్తోంది. రైతురుణమాఫీపై ఎంతగా విమర్శలు వస్తున్నాయో చెప్పలేం. దానిని సమర్థంగా తిప్పి కొట్టలేక పోతున్నారు. ఇకపోతే దుబారా ఖర్చులు తగ్గించుకుని అభివృద్ధికి బాటలు వేయాలి. పేదల జోలికి వెళ్లకుండా చూసుకోవాలి. హైడ్రాను కేవలం ఉన్నతవర్గాల ఆక్రమణలకే పరిమితం చేయాలి. పేదలకు ప్రత్యామ్నాయం చూపి ముందుకు సాగాలి. అలాగే తొలుత అభివృద్ధి పనులకు పెద్దపీట వేయాలి. రుణాల జోలికి వెళ్లకుండా, ప్రజలపై భారం మోపకుండా, గుదిబండ గా ఉన్న పథకాలను ముందు పక్కన పెట్టే ప్రయత్నం చేయాలి. విద్యా, వైద్య రంగాల్లో చర్యలను ఆహ్వానించాల్సిందే. అయితే నేటికీ వైద్యరంగం వెక్కిరిస్తోంది. ప్రైవేట్ వైద్యానికే ప్రజలు మొగ్గు చూపుతున్నారు. అందువల్ల క్షేత్రస్థాయిలో దీనిని ప్రథమంగా సంస్కరించాలి. ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి. ఆస్పత్రులను బలోపేతం చేయాలి. ఇలా చేయడం వల్ల ఆరోగ్య రంగం బలోపేతం అవుతుంది. ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లేలా చేయాలి.అప్పుడే ప్రభుత్వంపై భారం తగ్గగలదు. కానీ అలా చేసే దమ్ము కనిపించడం లేదు. అందులోనూ కాంగ్రెస్‌లో కుమ్ములాటలు, వర్గాలు ఎప్పుడూ మేల్కొని ఉంటాయి. నాయకుడిని సులువుగా పనిచేయ కుండా చేస్తారు. అలా కాకుండా నాయకత్వ లక్షణాలతో కాంగ్రెస్‌లో పులిలా నిలబడ్డది ఉమ్మడి ఎపిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఒక్కరే. ఎంతో బలమైన నేతగా ఉన్న చెన్నారెడ్డిని సైతం అప్పట్లో ముప్పు తిప్పలు పెట్టారు. ఇప్పుడు రేవంత్ రెడ్డికి కూడా అలాంటి ముప్పే పొంచి ఉంది. ఆయన చుట్టూ ముళ్ల కంచెలే ఉన్నాయి. ఓ వైపు కేబినేట్‌లో ప్రతి ఒక్కరూ తమకుతాము సిఎంగా ఊహించుకుంటూ పోతున్నారు. అందుకే బలమైన నిర్ణయాలతోనే ప్రజల్లో నేతగా నిలబడే ప్రయత్నం చేయాలి. ధరణి,రేషన్ కార్డులు, ఇళ్లు వంటివన్నీ త్వరగా పూర్తి చేసే ప్రయత్నం చేయాలి.వాటిని అమలు చేసేందుకే సత్తా కావాలి. అందునా తెలంగాణలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితి దారుణం గా ఉంది. గత ప్రభుత్వం 14లక్షల కోట్లు అప్పుల్లో ఉంచిందని ప్రభుత్వమే ఆరోపిస్తోంది. ఈ క్రమంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన సిఎం రేవంత్ రెడ్డికి ఎన్నికల హామీలను అమలు చేయడం అంత సులభం కాదు. ఎందుకంటే ఖజానా నిండుకుని ఉంటే ఇది పెద్ద సమస్య అయ్యేది కాదు. కొన్ని గ్యారెంటీ లను అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందున్నది ముసళ్ల పండగే అని చెప్పుకోవాలి. ముళ్లకంచెల ను దాటాలి. ప్రధానంగా రైతులకు 2లక్షల రుణమాఫీ, రైతుబంధు పంపిణీని పూర్తి చేయాల్సిన కార్యక్రమాల్లో విమర్శలు రాకుండా చూడాలి.. ఈ హామీలను ప్రభుత్వంలోకి రాగానే నెరవేరుస్తామని మాట ఇచ్చారు. ఈ క్రమంలో రైతుబంధు ఎప్పుడు జమ చేస్తారో చెప్పాలని అప్పులు చేసిన నేతలు విమర్శిస్తున్నారు. పదేళ్ల దరిద్రపు వారసత్వాన్ని అందించిన బిఆర్ఎస్ ఇప్పుడు తమ హయాంలో ఉన్న సమస్యలపైనే నిలదీయడం సిగ్గుచేటు. స్కూళ్లు, కాలేజీలు, హాస్టళ్లు, ఆస్పత్రులల్లో సమస్యలు ఈనాటివి కాదు. ఇవన్నీ మరని బిఆర్ఎస్ నేతలు అప్పుడే డిమాండ్లు మొదలు పెట్టారు. ప్రధానంగా రైతుబంధుతో పాటు ధాన్యం కొనుగోళ్లపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఇచ్చిన మాట ప్రకారం రైతుబంధు ఎప్పట్నుంచి ఇస్తారో అసలుసిసలు రైతులకు స్పష్టత ఇవ్వాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుబంధును ఎకరాకు రూ.15వేలు ఇస్తామని చెప్పారు. చిన్న,సన్నకారు రైతుల వివరాలను సేకరించి వారికే పట్టం కట్టాలి. అలాగే ఇలాంటి ఉదార పథకాలకు పాతర వేయాలి. రూపాయి కిలో బియ్యం పక్కన పెట్టాలి. హైడ్రా కారణంగా వస్తున్న విమర్శలను సమర్థంగా ఎదుర్కోవాలి. ఇదంతా ఒక ఎత్తయితే.. కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆర్థిక స్థితిని చక్కదిద్దుకుంటూనే.. పార్టీని సమన్వయం చేసుకుంటూ సాగాల్సిన అవసరం సిఎం రేవంత్ ముందుంది. ఎన్నికలకు ముందునుంచే అనేక సందర్భాల్లో ప్రభుత్వం వస్తే ఎలా చేస్తామో..ఎలా ముందుకు వెళతామో అన్న స్పష్టమైన విధానాలను రేవంత్ రెడ్డి ప్రకటించారు. బహుశా ఆయన మదిలో ఇవన్నీ అమలు చేయడమెలా అన్న ప్రణాళిక ఉండివుంటుంది. ప్రభుత్వపరంగా ఇవన్నీ చేయడం ఒక ఎత్తయితే పార్టీలో అందరినీ కూడగట్టుకుని పోవాల్సి ఉంటుంది. పదవుల మీద ఆశతో చాలామంది ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కొద్దిపాటి మెజారిటీ మాత్రమే లభించడంతో పాటు, పార్టీ కోసం శ్రమించిన వారు అనేకులు బయట ఉన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలు అందరినీ సమన్వయం చేసుకుంటూ వెళ్లడం కత్తిమీద సాములాంటిది. కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ రెడ్డికి పూర్తి అండగా ఉన్నప్పటికీ శాసనసభ్యులను విశ్వాసంలోకి తీసుకుని కదలాల్సి ఉంటుంది. సుస్థిర, సమర్థ ప్రభుత్వాన్ని అందించడం ద్వారా ముందుకు సాగడం ప్రస్తుతం రేవంత్ రెడ్డికి కత్తి మీద సాము లాంటిదే.

# దారిద్ర్య నిర్మూలనలో పాలకుల వైఫల్యాలు




పేదరిక నిర్మూలన పేరిట ప్రత్యేకంగా ఏటా ఓ రోజును కేటాయించి జరుపుకొంటూనే ఉన్నాం. అదే అక్టోబర్ 17 అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం.'అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం' ప్రతి ఏటా అక్టోబర్ 17న నిర్వహించబడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా పేదరికంలో మగ్గుతున్న వారి స్థితిగతులను అర్థం చేసుకుని, పేదరిక నిర్మూలనకోసం కృషి చేసేందుకు ఐక్యరాజ్య సమితి 1990అక్టోబర్ 17న అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం నిర్వహించాలని అధికారికంగాప్రకటించింది.హింసకు అత్యంత హీనరూపం పేదరికం అనేది మహాత్మాగాంధీ మాట. దారిద్ర్యం ఒక సామాజిక, ఆర్థిక సమస్య. ఇది దీర్ఘకాలిక సామాజిక సమస్యగా ఉంది. సమాజంలో ఒక వర్గం కనీస అవసరాలైన ఆహారం, గృహవసతి, దుస్తులు పొందలేని పరిస్థితిని పేదరికం లేదా దారిద్ర్యం అంటారు. పేదరికంతో బాధపడుతున్న వారిని "పేదలు" అంటారు. పేదలకు ప్రధాన ఆదాయ వనరు ఉపాధి. కాబట్టి, ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. సరైన ఉపాధి అవకాశాలు లేని ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కష్టమైన పని. పేదరిక నిర్మూలన, సామాజిక పురోగతి కోసం చేపడుతున్న కార్యక్రమాలకు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు అతిపెద్ద సవాలుగా మారు తున్నాయి". ప్రజల చేతుల్లో డబ్బు ఉన్నంత మాత్రాన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందినట్లు కాదు, వారికి విద్య, వైద్యం, రుణ సదుపాయం, మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలి. అవన్నీ లేవంటే సమగ్ర అభివృద్ధి జరగడం లేదని భావించాలి. ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో 2030 నాటికి పేదరికాన్ని నిర్మూలించాలన్నది ఒకటి. కానీ, ఆ గడువు పూర్తయ్యే నాటికి కూడా ప్రపంచ జనాభాలో ఆరు శాతం మంది అంతర్జాతీయ దారిద్ర్య రేఖకు దిగువనే ఉంటారని 2019 జూలైలో ఆ సంస్థ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు "పేదలకు బాగానే అందు తున్నాయి. కానీ, నిరుపేదలకు అందడం లేదు". కొందరి గుప్పిట్లోనే సంపద 'దారిద్యానికి అంతం పలికి సంపదను సమానంగా పంపిణీ చేద్దాం' పేరిట ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన నివేదిక ఆసక్తికర అంశాలను వెల్లడించింది.101 దేశాల్లో 23.1 శాతం మంది పేదరికంలో ఉన్నట్లు తేలింది. ఇందులో సగం 18 ఏళ్లలోపువారే. అధ్యయనం జరిపిన దేశాల్లో 17.5 శాతం వయోజనులు పేదరికంలో మగ్గుతుండగా, 33.8 శాతం చిన్నారులు ఆ దురవస్థలో కూరుకుపోయి ఉన్నారు. 1990 నుంచి 2015 వరకు ప్రపంచంలో అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (రోజుకు 1.90 డాలర్లు (దాదాపు రూ.135) లేదా అంతకంటే తక్కువ ఆదాయం) వారి సంఖ్య 190 కోట్ల నుంచి 73.5 కోట్లకు తగ్గింది. అంటే, 1990లో మొత్తం జనాభాలో 36 శాతం మంది పేదరికంలో ఉంటే, 2015 నాటికి అది 10 శాతానికి తగ్గింది. 2015 నాటికి అసమానతల వల్ల వృద్ధిలో వెనకబాటు, దారిద్ర్య నిర్మూలనలో సానుకూలంగా పెరిగేటట్లు చేయడం తొలి లక్ష్యం, వయసు, లింగం వైకల్యం, జాతి, పుట్టుక, మతం, ఆర్థిక వంటి వైరు ధ్యాలతో నిమిత్తం లేకుండా 2030 నాటికి ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ ఆదాయం కనీస అవస రానికి అనుగుణంగా ఉండాలనేది భావన. 2012లో అంతర్జాతీయంగా 90 కోట్ల మంది రోజుకు 1.90 డాలర్ల కంటే తక్కువ కోట్లకు పడి పోయింది. ఈ గణాంకాలు ఎలా ఉన్నా, దుర్భర దారిద్ర్యం ప్రపంచ మానవాళిని దారుణంగా వేధిస్తోంది. 'క్రెడిట్ న్యూస్' నివేదిక ప్రకారం కేవలం ఒక శాతం సంపన్నుల చేతిలో ప్రపంచం లోని సగానికిపైగా సంపద కేంద్రీకృతమై ఉంది. శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన రంగాల్లో మానవ మేధ గగన సీమలను చుంబిస్తున్నా సర్వకాల సర్వావస్థల్లో విస్తరిస్తున్న పేదరి కానికి అడ్డుకట్ట వేయడంలో దారుణ వైఫల్యం వెక్కిరిస్తోంది. నేటికీ లక్షల మంది చిన్నారుల బాల్యం దోపిడికి గురవుతోంది. పేదరికంలో మగ్గుతున్న చిన్నారులు తమ హక్కుల్ని, ఆరోగ్యాన్ని, పోషకాల్ని, విద్యావకాశాలను కోల్పోతున్నారు. ఇవాళ అంతర్జాతీయ దారిద్ర్య నిర్మూలన దినోత్సవం జరుపు కొంటున్నాం. ప్రపంచం నుంచి పేదరికాన్ని తరిమి కొట్టడం సహస్రాబ్ది, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకంగా చెప్పుకొన్నారు. కానీ, ఆ లక్ష్యాలు సాకారమయ్యే అవకాశం కనుచూపు మేరలో కనిపించక పోవడమే బాధాకరం. అవమానాల నుంచి, వెలివేతల నుంచి బాధా సర్వదష్టులనూ విముక్తి కలిగించి, అందరి భాగస్వామ్యంతో పేదరికాన్ని పునాదుల నుంచి పరిమార్చడమే నినాదంగా పేదరిక నిర్మూలన దినోత్సవం జరుపుతున్నారు. సర్వత్రా పెనువేగంతో విస్తరిస్తున్న అసమానతలు ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. దేశాల మధ్య యుద్ధం కాదు, పేదరికంపై సమరం చేయాలని ఆ మధ్య భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును ఈ నేపథ్యంలోనే అర్థం చేసుకోవాల్సి ఉంది. అందరికీ ఉపాధి కల్పించినట్లయితే పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించవచ్చు. ప్రభుత్వం, నీతి ఆయోగ్ ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. భారత దేశంలో వ్యవసాయం 50 శాతం శ్రామికులకు జీవనాధారం కల్పిస్తోంది. ఈ రంగం అనుబంధ వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించ గలదు. 2022 కల్లా రైతుల ఆదాయాలను సమయాల్లోనే కాదు, పంటలు విరగ పండిన సంవత్సరాల్లోనూ రైతులకు అరకొర ధంలైనా దక్కడం లేదు. అన్నదాతల ఆదాయాలు పెరగనంత వరకు పేదరికాన్ని నిర్మూలించలేం. ఇక భారతీయ శ్రామికుల్లో 92 శాతం అసంఘటిత రంగాల్లోనే పని చేస్తున్నారు. వారికి వేతనాలు బహు తక్కువ. పింఛన్ల వంటి సామాజిక భద్రత భృతులేవీ లభించవు. పైగా పని పరిస్థితులు దుర్భరం. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారిపోతున్న దృష్ట్యా సంఘటిత రంగ కార్మికులు సరికొత్త ఉద్యోగాల్లో మహిళల వాటా సైతం పెరగాలి. ఇతర దేశాల్లో 50 నుంచి శాతం మంది మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే, భారత దేశంలో వారి సంఖ్య కేవలం 24 శాతం. స్థూలంగా చూస్తే భారత్, చైనాలు రెండింటిలో అసమానత ఒకేరకంగా ఉన్నట్లు కనిపించినా భారతీయ పేదలు కనీస అవసరాలు కూడా తీరని దుస్థితిలో ఉన్నారు. విద్య, వైద్యం, ఇతర సేవలూ సరిగ్గా అందడం లేదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా... ఏళ్లయినా రైతులకు ఇప్పటికీ గిట్టుబాటు ధరలను అందించ లేక పోవడం విచారకరం. అనావృష్టి పీడిత ప్రతి పౌరుడికి కొంత ఆదాయం అందించడానికి సార్వజన కనీస ఆదాయ పథకం పెట్టాలని ప్రపంచమంతటా ప్రతిపాదనలు వస్తున్నాయి. ఈ పథకాన్ని మొదట వృద్ధుల సంక్షేమం కోసం అమలు చేయవచ్చు. దేశ జనాభాలో ఎనిమిది శాతంగా ఉన్న వృద్ధులకు దీనివల్ల ఎంతో ఊరట కలుగుతుంది. తరవాత మిగతా లబ్ధిదారులకు క్రమంగా ఈ పథకాన్ని వర్తింప జేయవచ్చు. అనారోగ్యం ఉపాధి కోల్పోవడం, పంట నష్టం వంటి అనూహ్య విపత్తులతో అతలా కుతలమయ్యే పేదలకు కనీసాదాయ పథకం ఎంతో కొంత ఆసరా ఇస్తుంది. అదే సమయంలో పేదలకు సరైన ఉపాధి కల్పించడం ఎంతో ముఖ్యం.

**రామ కిష్టయ్య సంగన భట్ల**

# రామకృష్ణుని అమృత బిందువులు - 57

కొందరు ప్రధాన శిష్యులతో...జూన్ నెల 1885 .ఒక శనివారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో, రామకృష్ణులు దక్షిణేశ్వర్ లోని కాళికాలయంలో తమ గదిలో భోజనానంతరం విశ్రాంతి తీసుకుంటున్నారు. ఎండాకాలం కావడం వలన భక్తులు పలుచగా వున్నారు. ఒక పండితుడు చాపపై కూర్చుని వుండగా, ఏకైక కుమార్తెను కోల్పోయిన బ్రాహ్మణ వితంతువు ఒకామె, వుత్తరం వైపు వాకిలి వద్ద నిలబడి వున్నది. కిశోరీ, ద్విజుడు మరి కొందరు భక్తులు కూడా వున్నారు. రామకృష్ణులకు ఈ మధ్య ఆరోగ్యం బాగుండటం లేదు. గొంతునొప్పి, జలుబుతో బాధపడుతున్నారు. ఆయనకు రాబోయే కేన్సరు వ్యాధికి ఇవి సూచనలుగా గోచరిస్తున్నాయి. అనారోగ్యంగా వుండి కూడా, రామకృష్ణులు, ఆరోజు సత్సంగంలో, భగవంతుడు మానవ రూపంలో ఎందుకు వస్తాడో వివరిస్తున్నారు. :' భగవంతుడు మానవరూపము యెందుకు ధరిస్తాడో తెలుసా ? భక్తుల కోసమే ! భక్తులు, మానవరూపంలో వున్న ఆయన వాక్కును వినవచ్చు. ఆయన ప్రదర్శించే లీలలను చూడవచ్చు. ఆయనతో సఖుడిగా తిరిగే ఆనందాన్ని పొందవచ్చు. కొందరు మహనీయులతో సంచరించినా భగవంతుడు స్వల్పంగానే వ్యక్తం అవుతాడు. ఏదైనా వస్తువు చప్పరించినప్పుడు వచ్చే కొద్దిగా మధురమైన రసం లాంటిది, పువ్వును చప్పరిస్తే దొరికే కొద్ది మధువు లాంటిది, మహనీయులతో సాహచర్యం. ' అని చెబుతూ, భక్తులకు తానూ చెబుతున్నది అర్థం అవుతున్నదో లేదో, అడిగి తెలుసుకున్నారు, రామకృష్ణులు. తిరిగి మాట్లాడుతూ, ' పూర్వజన్మ సంస్కారాలు అనేవి యెప్పుడూ వుంటాయి. వెనుకటి జన్మలలో చేసిన సత్కర్మలే చివరిజన్మలో నిష్కపట స్వభావాన్ని పొందడానికి



దోహదం చేస్తాయి. అంటే ఆఖరిజన్మలో పరమానంద భరితుడై, పిచ్చివానివలె సంచరించే స్థితి అన్నమాట. నిజం చెప్పాలంటే అదికూడా భగవదేచ్ఛ. ఆయన తలుచుకున్న విధానాన్ని బట్టే ఈ జగత్తు పరిభ్రమణము, ఆగిపోవడమూ. 'అని, ఈ వాక్ప్రవాహం సాగుతుండగా, కుమార్తె మరణించిందన్న దుఃఖంలో వున్న వితంతు స్త్రీ రామకృష్ణులు తనతో మాట్లాడతారేమో అని ఆశగా చూస్తున్నది. ఆమె తన ఏకైక కుమార్తెను జమీందారుల ఇంట్లో కోడలుగా యిచ్చింది. అల్లుడు రాజా బిరుదము పొందినవాడు, కలకత్తా వాసి. ఆమె పుట్టింటికి వచ్చినప్పుడల్లా, మందీ మార్బలంతో మహారాణిలా వచ్చి కొన్ని రోజులు వుండి వెళ్ళేది. హఠాత్తుగా ఆమె చనిపోవడంతో, ఈ మహిళకు దిక్కుతోచక అపరిమిత దుఃఖంతో, కొద్దిరోజులుగా బాగ్ బజార్ నుండి దక్షిణేశ్వర్ కు తరచుగా వస్తున్నది. రామకృష్ణులు ఆమె మనసు ఉపశమించే ఉపాయం చెబుతారేమో అని, ఆశతో. శ్రీరామకృష్ణులు ఆమె వైపు చూసీచూడనట్లుగా, ' మ ' వైపు చూస్తూ, తమ సంభాషణ కొనసాగించారు :' అసలు విషయం ఏమిటంటే, భగవంతుడే సత్యం. తక్కినవన్నీ అనిత్యం. జీవుడు, జగత్తు, ఇల్లూ, వాకిలీ, పిల్లాజెల్లా, ఇవన్నీ గారడీవాడి గారడీలో సృష్టించిన వస్తువుల లాంటివే. గారడీవాడు ఏదోమంత్రం చదివి, కుండమీద మూత తీయగానే, కుండలో నుండి గుంపులు గుంపులుగా పక్షులు బయటకు వస్తాయి. మళ్ళీ చూస్తే కనబడవు. కానీ గారడీవాడు మాత్రం అక్కడ ఒక్కడే ఉంటాడు. గారడీవాడే సత్యం. వాడు చేసేదంతా అనిత్యం. అనిత్యం అంటే, ఇప్పటికిప్పుడు వుంటుంది. ఎప్పటిదాకా వుంటుందో తెలీదు. అంతలోనే మాయమై పోతుంది. " భగవంతుడు మహాసముద్రం వంటివాడు. జీవులో ! అందులో బుడగల వంటివారు. అందులోనే జన్మించి లయమై పోతారు. పెద్దవాళ్ళను పెద్దబుడగలుగా అనుకుంటే, చిన్నవారు చిన్న బుడగలు అనుకోవచ్చు. భగవంతుడే సత్యం. ఆయన పట్ల భక్తి పెంపొందించుకోవాలి. ఆయనను సాక్షాత్కరించుకోవడానికి ప్రయత్నించాలి. దుఃఖించడం వలన ఏమిప్రయోజనం ? ' అని అన్యాపదేశంగా ఆక్షోభను అనుభవిస్తున్న స్త్రీకి చెప్పినట్లు చెప్పారు. అందరూ మౌనంగా వుండిపోగా, ఆస్త్రీ మాత్రం, ' ఇక నేను వెళతాను. ' అన్నది. దానికి రామకృష్ణులు సాదరంగా, ' ఇప్పుడే వెడతావా ? బయట చాలా ఎండగా వున్నది. వేరెవరితోనైనా బండిలో పోవచ్చుకదా, కొద్దిసేపటి తరువాత. ' అన్నారు. రామకృష్ణుల అనుగ్రహంతో మరికొంత రేపు.

**సేనాధిపత్యం రమేష్**

# కోపం ఒక శాపం

కొందరికి కోపం ముక్కు మీదే ఉంటుంది.చీటికిమాటికి చిరచిరలాడుతూ ఆగ్రహం ప్రదర్శిస్తారు.మనిషికి కోపం శత్రువు లాంటిది. అది ఎందరినో శత్రువుల్ని తెచ్చిపెడుతుంది. ఎన్నో అనర్థాలకు కారణమవుతుంది.మనసుకు నచ్చని మాటలు విన్నా, నచ్చనివారిని చూసినా కొందరికి ఇట్టే కోపం వచ్చేస్తుంది. అలాంటప్పుడు సరిపడని మాటలను పట్టించుకొనక పోవడం, కోపం కలిగించేవారి నుంచి మన దృష్టిని మరల్చుకోవడం మంచి పరిష్కారం.తగిన కారణం ఉంటే కోపాన్ని ప్రదర్శించి నయానో భయానో ఎదుటివాడి తప్పిదాలను సరిదిద్దే ప్రయత్నం చేయకపోతే సంభవించే దుష్ఫలితాలకు మనమే కారణం కావచ్చు.సరైన పద్ధతిలో కోపాన్ని ప్రదర్శించడం అనేది అంత సులభం కాదన్నది విదుర నీతి.అనవసరంగా క్రోధాన్ని ప్రదర్శించడం అనేది మనం విషం తాగుతూ ఎదుటివాణ్ని చావాలని కోరుకోవడం లాంటిది.ఎవరిపైనైనా విసిరేందుకు ఎర్రగా కాలిన నిప్పు కణికలను చేతిలోకి తీసుకోవడం లాంటిదే కోపం..!కోధం ప్రతీకారాన్ని ప్రోత్సహిస్తుంది. అది సరైన పద్ధతి కాదని బుద్ధుడు అంటాడు.బలవంతులైనవారు క్షమిస్తారు. విజ్ఞత కలిగినవారు అసలు పట్టించుకోరు. దీనితో మనకు కోపం తెప్పించినవాడు అవమానం చెందుతాడు.పంచవటిలో సీత అపహరణకు గురైనప్పుడు శ్రీరాముడు ఎంతో వేదనతో గోదావరిని, చెట్టు గుట్టలను, పశుపక్ష్యాదులను ఆమె ఉనికిని తెలపమని వేడుకొంటాడు. గోదావరి మారు పలకక జలజలా ప్రవహిస్తూనే ఉంటుంది. పశువులు మోరలెత్తి శ్రీరాముడి వైపు జాలిగా చూస్తాయే కాని బదులు పలకవు. అప్పుడు రాముడికి వచ్చిన కోపం చూసి ప్రకృతి మొత్తం వణికిపోతుంది. తన వేదనను పట్టించుకోని ఈ పృధ్విని, సీత జాడ తెలపలేని జీవజాలాన్ని నాశనం చేస్తానంటూ బాణాన్ని ఎక్కుపెడతాడు. అప్పుడు సౌమిత్రి- 'అన్నా, ఈ కోపం నీకు శత్రువు అవుతుంది.




నిగ్రహించు. స్వభావరీత్యా నీవు మృదుస్వభావుడివి. ఆత్మనిగ్రహం కలవాడివి. నీ బాణంలోని అగ్నికీలలు ప్రపంచాన్ని పటాపంచలు చేస్తే వదిన సీతమ్మను ఎక్కడని వెతుకుతావు. ఆ మాత సైతం నీ బాణాగ్నికి ఆహుతి అవుతుంది కదా! నీ కోపం వెనక ఉన్న ప్రేమను వేదనను అర్థం చేసుకొన్నవారు మనకు స్నేహితులుగా విశ్వాసపాత్రులుగా లభించక మానరు. వెతికితే ఏదైనా పరిష్కారం దొరుకుతుంది. కోపం కన్నా మనకు శత్రువు వధ ముఖ్యం. ఇప్పుడు మన కర్తవ్యం సీతమ్మ అన్వేషణ' అని రాముణ్ని శాంతపరుస్తాడు.సమాజ పరిస్థితులకు తగ్గట్టు కోపాన్ని అదుపులో ఉంచుకోవాలి. కోపాన్ని మన అదుపులో ఉంచే ఓర్పు నేర్చుకోవాలి.ఓర్పు వల్ల జటిలమైన పనులు సైతం సఫలం అవుతాయి. జాతి ప్రయోజనాన్ని ఆశించి కోపం కనబరచవచ్చు.ఆగ్రహం ప్రదర్శించేందుకు గాంధీజీ సత్యాగ్రహాన్ని ఎంచుకున్నారు.కోపం నేరుగా ఉన్నట్టుండి పుట్టుకు రాదు. దానికి కారణం కావాలి. మౌన పోరాటం, నిరాహార దీక్ష , అలగడం, సహాయ నిరాకరణ లాంటి 'మెతక కోపపు పద్ధతులు సమాజానికి మేలు చేస్తాయి.కోపం వ్యక్తిగతం కాకూడదని జిడ్డు కృష్ణమూర్తి 'ది సాంగ్స్ ఆఫ్ లైఫ్'లో సూచించారు. వ్యక్తిగతం అయితే మాత్రం కోపం ఒక శాపమే..!??

## విజయవాడలో మంత్రి ప్రజా దర్బార్

**క్యాంపు కార్యాలయంలో వినతులు స్వీకరించిన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి**



**విజయవాడ,అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** రాష్ట్ర రవాణా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి విజయవాడ విడిది కార్యాలయంలో పలు ప్రాంతాల నుండి వచ్చిన పలువురి నుండి మంత్రి వినతి పత్రాలు స్వీకరించి, వారి సమస్యలకు మంత్రి పరిష్కరించారు. సంబంధిత అధికారులకు ఫోను చేసి ప్రాధాన్యత క్రమంలో సమస్య పరిష్కరించాలని కోరారు.

## అత్యాధునిక ఫర్టిలిటీ చికిత్స ద్వారా గర్భం దాల్చిన మహిళ



**విజయవాడ,అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** గర్భధారణ సమస్యల కారణంగా సవాళ్లతో కూడిన సుదీర్ఘ ప్రస్థానం తరువాత 29 ఏళ్ల మహిళ భక్తి (పేరు మార్చబడింది) విజయవంతంగా గర్భం దాల్చింది. విజయవాడలోని ఇందిరా ఐవీఎఫ్ లో అత్యాధునిక ఫర్టిలిటీ చికిత్సను తీసుకున్న తరువాత.. ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మఇచ్చింది. ఈ సందర్భంగా ఇందిరా ఐవీఎఫ్ లో గైనకాలజిస్టు, ఐవీఎఫ్ నిపుణులు అయిన డాక్టర్ కవిత చలసాని మాట్లాడుతూ ఆమె ఎనిమిదేళ్లకు పైగా గర్భధారణ సమస్యలతో ఆమె పోరాడిందన్నారు. వైద్యపరీక్షల్లో ఆమె అండాశయం కుచించుకుపోయి ఉన్నట్టుగా గుర్తించారన్నారు. మరొక ఆస్పత్రిలో గర్భధారణ కోసం చేసిన అనేక ప్రయత్నాలు విఫలం అయ్యాయని, ఇందులో ఆరుసార్లు అండాశయం నుండి గుడ్డు రావడానికి వైద్యం తీసుకున్నారన్నారు. రెండుసార్లు గర్భాశయంలో వీర్యనిక్షేపణ కూడా ఉన్నాయని, క్లిష్టతరమైన పరిస్థితులను అధిగమించి, ఇందిరా ఐవీఎఫ్ లోని నిపుణుల సాయంతో ఆమెకు చికిత్స విజయవంతం అయింది అన్నారు. ఇందిరా ఐవీఎఫ్ కేంద్రానికి ఆమె చేరుకునే సమయానికి ఆమె అండాశయం గణనీయంగా కుచించుకు పోయి ఉన్నట్లు వైద్యపరీక్షల్లో తేలిందని, సహజపద్ధతుల్లో ఆమె గర్భం దాల్చగల అవకాశాలను పరిమితం చేసేశాయని, ఆమె విషయంలోని సంక్లిష్టతల దృష్ట్యా ప్రత్యేకించిన ఫర్టిలిటీ చికిత్స ప్రణాళికను సూచించామన్నారు. ఇంట్రాసైటోప్లాస్మిక్ స్పెర్మ్ ఇంజెక్షన్ (ఐసిఎస్ఐ) అనే అత్యాధునిక విధానం ఆమె విషయంలో గర్భందాల్చే అవకాశాల పరిశీలించి, చికిత్స సఫలమై.. అంతిమంగా ఆరోగ్యకరమైన బాబును ప్రసవించడం జరిగిందని చెప్పారు.

## సరికొత్త కైలాక్ ప్రారంభించిన స్కోడా ఆటో ఇండియా




**విశాఖపట్నం,అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** స్కోడా ఆటో ఫిబ్రవరిలో కాంపాక్ట్ ఎస్‌యువి తన నూతన కైలాక్ ప్రారంభించింది. ఈ నూతన వాహనాన్ని నవంబరు 6, 2024న ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శించనున్నారు. కైలాక్‌తో, స్కోడా ఆటో ఇండియా పలు రకాల ఎస్‌యువిలను ఆఫర్ చేస్తుండగా, ఇందులో కోడియాక్ మరియు స్కోడా ఆటో ఇండియా 2.0 నుంచి మొదటి లాంచ్ కూడా ఉండగా, ప్రాజెక్ట్, మిడ్-సైజ్ ఎస్‌యువి, కుషాక్ కూడా ఇందులో ఉన్నాయి. కైలాక్ స్కోడా ఆటోను సబ్-4మీ విభాగంలో అందుబాటులోకి తీసుకువస్తుండగా, భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సెగ్మెంట్‌లలో ఒకటిగా, ఇది మొత్తం భారతీయ కార్ల మార్కెట్‌లో దాదాపు 30 శాతం వాటాను కలిగి ఉంది. కైలాక్ తన ఆధునిక, బోల్డ్ మరియు మస్కులర్ స్టైలింగ్, నిరూపితమైన స్కోడా డ్రైవింగ్ డైనమిక్స్, రాజీపడని భద్రత మరియు మంచి ఫీచర్ల కలయికతో కాంపాక్ట్ ఎస్‌యువి సెగ్మెంట్‌కు కొత్త కోణాన్ని జోడించేందుకు సిద్ధంగా ఉంది. కైలాక్‌ను విడుదల చేయడం ద్వారా స్కోడా ఆటో భారతదేశంలో 'న్యూ ఎరా'లోకి ప్రవేశిస్తోంది. ఇది యూరప్ వెలుపల బ్రాండ్‌కు అత్యంత ముఖ్యమైన మార్కెట్. స్కోడా ఆటో ఫోక్స్‌వ్యాగన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ పియూష్ అరోరా మాట్లాడుతూ, 'స్కోడా ఇండియా నుంచి మొదటి కాంపాక్ట్ ఎస్‌యువి కైలాక్‌ను అందించడం మాకు గర్వకారణం. కైలాక్ రూపకల్పన, అధిక స్థాయి లోకలైజేషన్‌తో తయారు చేశాము. ఇది మా 'మేక్ ఇన్ ఇండియా' నిబద్ధతను బలోపేతం చేస్తుంది. ఇది మా విలువకు పెద్ద పీట వేసే వినియోగదారులు కోరుకునే ప్రాక్టికల్ ఫీచర్‌లతో పాటు డ్రైవింగ్ డైనమిక్, సేఫ్టీ మరియు కంఫర్ట్ గ్రూప్ డీఎన్‌ఏని సూచిస్తుందని తెలిపారు.

## వాహనాల తనిఖీ నిర్వహించిన ఎస్ఐ ఖాదర్ భాష



**అద్దంకి, అక్టోబరు 16(ఆంధ్ర పత్రిక):** బుధవారం పట్టణంలోని భవాని సెంటర్ నందు వివిధ వాహనాలను తనిఖీ నిర్వహించిన ఎస్ఐ ఖాదర భాష ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలలో గంజాయి గాని ఎలాంటి మత్తు పదార్థాలు గాని రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నియమా నిబంధనలు తప్పక పాటించాలని కోరారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

## అర్బన్ బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**రాష్ట్ర గనులు మైనింగ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర.**





**మచిలీపట్నం ,అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** అర్బన్ బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం ఉదయం నగరంలోని జిల్లా పరిషత్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన గుంటూరు అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు ను మంత్రివర్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు లాకర్లు డిపాజిట్లు రుణాల విభాగాలను క్యాష్ కౌంటర్లను పరిశీలించారు. అనంతరం వినియోగ దారులకు తనదైన శైలిలో మెరుగైన సేవలు అందించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని మంత్రివర్యులు బ్యాంక్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, బ్యాంకు చైర్మన్ బోనబోయిన శ్రీనివాస యాదవ్, వైస్ చైర్మన్ ఎం బసివి రెడ్డి, డైరెక్టర్లు కే రామారావు, ఎస్ కే సైదా, ఆర్ భాస్కరరావు, సీఈవో ఎం. సంజీవరావు, డిప్యూటీ సీఈవో కే.అప్పారావు, అసిస్టెంట్ మేనేజర్ వై. నాగార్జున, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, స్థానిక ప్రముఖులు బండి రామకృష్ణ బంద్రెడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

## కోకో సాగులో సవాళ్లను అధిగమించేందుకు సమష్టి వ్యూహాలు




**- నాణ్యమైన మొక్కలు, పంట యాజమాన్యంతో అధిక దిగుబడులు- ఆధునిక సాంకేతికత తోడుగా పంట కోత అనంతర జాగ్రత్తలతో రైతులకు మేలు- విలువ జోడింపు ఉత్పత్తులు దిశగా కూడా అడుగులేయాలి- ఏపీ కోకో బీన్స్‌కు ప్రపంచంలోనే అత్యుత్తమైన ఘనా బీన్స్‌తో సమాన నాణ్యత- రాష్ట్రంలో ఏటా అయిదు వేల హెక్టార్లలో కోకో విస్తరణకు ప్రణాళికల రూప కల్పన- కోకోపై అంతర్రాష్ట్ర భాగస్వామ్య పక్షాల మేధోమథన సదస్సులో ఉద్యాన అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు**

**విజయవాడ,అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** కోకో సాగులో సవాళ్లను అధిగమించి, అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయంతో రైతులకు మేలు జరిగేందుకు సమష్టి కృషి అవసరమని వివిధ రాష్ట్రాల శాస్త్రవేత్తలు, అధికారులు ఉద్ఘాటించారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలో కోచి కేంద్రంగా పనిచేస్తున్న డైరెక్టరేట్ ఆఫ్ క్యాష్యూ నట్ అండ్ కోకో డెవలప్‌మెంట్(డీసీసీడీ), ఆంధ్రప్రదేశ్ ఉద్యాన శాఖ సంయుక్తంగా బుధవారం విజయవాడలోని హెూటల్ పార్క్ ఎన్‌లో కోకో పంటపై భాగస్వామ్య పక్షాల సదస్సును నిర్వహి ంచింది. ఈ సదస్సులో డీసీసీడీ డైరెక్టర్ డా. ఫెమీనా, ఏపీ ఉద్యా న శాఖ డైరెక్టర్ డా. కె.శ్రీని వాసులుతో పాటు రైతులు, వివిధ రాష్ట్రాల శాస్త్రవేత్తలు, మార్కెటింగ్ ఏజెన్సీ లు, ఉద్యాన శాఖ అధికారులు తదితరులు పాల్గొని కోకోకు సంబంధించి విత్తు నుంచి విక్రయం వరకు ఎదురవుతున్న సమస్యలు, వాటిని అధిగ మిం చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. నాణ్యమైన మొక్కల ఉత్పత్తి (హైబ్రిడ్లు, క్లోన్లు), పంట ఉత్పత్తి డిమాండ్, సరఫరా సమస్యలు, నాణ్యమైన బీన్స్ ఉత్పత్తి, విలువ జోడింపు, పంట కోత అనంతర నిర్వహణ, కోకో అభివృద్ధికి సమగ్ర వ్యూహాలు తదితరాలపై మేధోమథనం జరిపారు. సదస్సు లో ఏపీ ఉద్యాన శాఖ డైరెక్టర్ డా. కె.శ్రీనివాసులు మాట్లాడుతూ డా. వైఎస్ ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విజయరాయిలో అధిక నాణ్యత గల మొక్కల ఉత్పత్తికి కోకో క్లోనల్ ఆర్చర్డ్ ఏర్పాటుచేసినట్లు వివరించారు. కోకో సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ఉద్యాన శాఖ, డా. వైఎస్ఆర్ ఉద్యాన వర్సిటీతో కలిసి ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. కోకో పంట విస్తరణకు, బీన్స్ ఆరబోత, ఫెర్మెంటేషన్ ప్యాక్ హౌస్‌లు, చాక్లెట్ల ఉత్పత్తికి కోకో పౌడర్ ఆధారిత పరిశ్రమల స్థాపనకు ఉద్యానశాఖ రైతులకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రధాన కోకో ఉత్పత్తి రాష్ట్రంగా ఉందని.. 30,552 హెక్టార్ల విస్తీర్ణంలో సాగవుతూ 12,135 మెట్రిక్ టన్నుల డ్రైడ్ బీన్స్ వార్షిక దిగుబడి నమోదవుతోందని వివరించారు. ముఖ్యంగా ఏలూరు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, శ్రీకాకుళం, కోనసీమ, కాకినాడ, కృష్ణా, పార్వతీపురం మన్యం జిల్లాల్లో కోకోను రైతులు సాగుచేస్తున్నారన్నారు. విస్తీర్ణం, ఉత్పాదకత పరంగా ఏలూరు జిల్లా రాష్ట్రంలో ప్రథమస్థానంలో ఉన్నట్లు తెలిపారు. కొబ్బరి, ఆయిల్‌పామ్ తోటల్లో కోకో విస్తరణకు మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ఏటా 5 వేల హెక్టార్లలో కోకో పంట విస్తరణకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరిం చారు. ఏపీలో ఉత్పత్తి అవుతున్న కోకో బీన్స్ ప్రపంచంలోనే అత్యుత్తమైన ఘనా బీన్స్‌తో సమానంగా నాణ్యతను కలిగిఉన్నట్లు పేర్కొన్నారు. కోకో అంతరపంటతో రైతులకు రూ. 75 వేల మేర అదనపు ఆదాయంతో పాటు ప్రధాన పంట ఉత్పాదకత కూడా పెరుగుతోందని వివరించారు. రైతుల నైపుణ్యాలను మెరుగుపరచడం, అధిక నాణ్యత గల కోకో బీన్స్ ఉత్పత్తికి చేయూతనందించడం, పంట దశనుబట్టి విస్తరణ కార్యక్రమాలు నిర్వహించడంపైనా ప్రత్యేక దృష్టి అవసరమని వక్తలు స్పష్టం చేశారు. నర్సరీల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చీడపీడల నిర్వహణ, గ్రాఫ్టింగ్ టెక్నిక్స్, ఆర్టిఫీషియల్ పరాగ సంపర్కం, కొబ్బరి, ఆయిల్‌పామ్‌తో పాటు జీడితోటల్లోనూ కోకో సాగుకు అనుకూల పరిస్థితులు తదితరాలపైనా డీసీసీడీ డైరెక్టర్ డా. ఫెమీనా ఆధ్వర్యంలో విలువైన చర్చ జరిగింది. సమావేశంలో రాష్ట్ర ఉద్యాన శాఖ అదనపు డైరెక్టర్లు ఎం.వెంకటేశ్వర్లు, బాలాజీ నాయక్, హరినాథ్‌రెడ్డి, సహాయ సంచాలకులు సుధ, ఐకార్ సైంటిస్ట్ డా. ఎస్. ఎలైన్ అఫ్సారా, డా. వైఎస్ఆర్‌హెచ్‌యూ రీసెర్చ్ డైరెక్టర్ డా. ఎం.మాధవి, మాండలీజ్ ఇండియా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోకో ఆపరేషన్స్ మేనేజర్ రాజేష్ రామచంద్రన్, క్యాంప్కో లిమిటెడ్ (మంగళూరు) ఎండీ డా. బీవీ సత్యనారాయణ, కోకో ట్రెయిట్ (చెన్నై) నితిన్ చోర్డియా, ఎన్‌టీఆర్ జిల్లా ఉద్యాన అధికారి డా. పి.బాలాజీకుమార్ లు హాజరయ్యారు.

## ఆదర్శం.. తానా ఫౌండేషన్ సేవాభావం..!

**తానా అన్నపూర్ణ పేరుతో ప్రభుత్వాసుపత్రుల్లో క్రమం తప్పకుండా రోగులు, వారి బంధువుల ఆకలి తీరుస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం-దిగ్విజయంగా మూడేళ్లు పూర్తి చేసుకున్న ప్రవాస భారతీయుల స్వచ్ఛంద సంస్థ**





**విజయవాడ,అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** సాటి మనిషి అవసరాన్ని గుర్తించడం మంచితనం.. ఆ అవసరం తీర్చడం మానవత్వం.. ముఖ్యంగా గవర్నమెంట్ ఆసుపత్రుల్లో న్యూట్రీషియన్ ఫుడ్ అందక ఎందరో రోగులు, వారి బంధువులు ఇబ్బందులు పడుతుంటారు. ఈ సమస్యను గుర్తించిన తానా ఫౌండేషన్ (ఉత్తర అమెరికా తెలుగు సంఘం) అందిస్తున్న సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. తానా అన్నపూర్ణ పేరుతో విజయవాడ పాత ప్రభుత్వాసుపత్రి, గుంటూరు, తెనాలి ప్రభుత్వాసుపత్రుల్లో ఉచిత ఆహార పంపిణీ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు క్రమం తప్పకుండా వారి ఆకలి తీరుస్తోంది. ఫలితంగా అందరికీ ఇంటి భోజనం తలపించేలా రుచికరమైన, నాణ్యమైన ఆహారపద్దార్థాలతో ఈ విధమైన భోజన వసతిని కల్పించడం పట్ల ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. విజయవాడలోని పాత ప్రభుత్వాసుపత్రిలో తానా అన్నపూర్ణ పేరుతో ఏర్పాటు చేసిన ఉచిత భోజన సదుపాయం బుధవారం నాటికి మూడేళ్లు దిగ్విజయంగా పూర్తయినట్లు తానా ఫౌండేషన్ ట్రస్టీ మరియు అన్నపూర్ణ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేష్ పుట్టగుంట తెలిపారు. ప్రధానంగా అక్షయ పాత్ర వారి సహకారంతో నిత్యం ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు,బాలింతలు, గర్భిణీలు కడుపు నిండా తృప్తిగా భోజనం చేయడం ద్వారా ఈ కార్యక్రమం విజయవంతం కావడం పట్ల అక్షయ పాత్ర సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. తానా అన్నపూర్ణ ద్వారా పంపిణీ చేస్తున్న భోజనాలను ఇప్పటివరకు మూడు లక్షల 40వేల మంది భుజించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్విరామంగా నిర్వహించడం పట్ల తానా ప్రెసిడెంట్ నిరంజన్ శృంగవరపు, ఫౌండేషన్ ఛైర్మన్ శశికాంత్ వల్లేపల్లి సురేష్ పుట్టగుంటకు అభినందనలు తెలిపారు. సామాజిక బాధ్యతగా తానా ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అక్షయ పాత్ర సంస్థ తరఫున విలాస స్వామీజి పాల్గొన్నారు.

## త్రిపురాంతకం సీఐ నేర సమీక్ష సమావేశం




**కురిచేడు,అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** కురిచేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసు అధికారులతో కేసుల పరిష్కారంలో జాప్యం తగదని నేర సమీక్షా సమావేశం నిర్వహించిన ప్రకాశం జిల్లా త్రిపురాంతకం సీఐ. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, ఆదేశాల మేరకు, జిల్లాలోని కురిచేడు పోలీసు స్టేషన్‌లో త్రిపురాంతకం సీఐ నేర సమీక్ష సమావేశం నిర్వహించి పోలీస్ అధికారులతో , కేసుల పరిష్కారంలో జాప్యం తగదని,పిల్లలు, మహిళలు, వృదులకు సంబంధించిన కేసుల త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. స్టేషన్ వారిగా కేసుల వివరాలు ,పురోగతి తెలుసుకొని వాటిని పరిష్కారంచే దిశగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ల ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు .

## వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా ఉచిత ఇసుకను సరఫరా చేసేలా అన్ని చర్యలు

**జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా**



**విజయవాడ,అక్టోబరు16(ఆంధ్రపత్రిక):** ఉచిత ఇసుక విధానంలో భాగంగా కంచికచర్ల మండలం పెండ్యాల 1,2 రీచ్ల పరిధిలోని నందిగామ మండలం కంచెల గ్రామంలోని ఇసుక స్టాక్ యార్డ్, వత్సవాయి మండలం శనగపాడు, ఇందుపల్లి స్టాక్ యార్డ్లను బుధవారం జాయింట్ కలెక్టర్ నిధి మీనా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా 15 రీచ్లను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని దీనిలో భాగంగా ముందుగా నేడు నాలుగు రీచ్లను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నీటి ప్రవాహం ఉన్నందున 11 రీచ్లలో ప్రవాహం తగ్గిన వెంటనే ప్రారంభించి ఇసుకను అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన నాలుగు రీచ్లలో 3 లక్షల 69 వేల మెట్రిక్ టన్నులతో పాటు ఇప్పటికే అందుబాటులో ఉన్న మొగులూరు, కీసర, అనుమంచిపల్లి స్టాక్ యార్డ్లతో కలిపి మొత్తం 15 రీచ్లకు సంబందించి 11 లక్షల 6వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. ప్రారంభించిన రీచ్లకు సంబంధించి మ్యాపింగ్ నిర్వహిస్తున్నందున రేపటి నుండి ఆన్లైన్, ఆఫ్లైన్ విధానంలో ఇసుకను వినియోగదారులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. కొత్తగా ప్రారంభించిన రీచ్లలో జిల్లా ఇసుక స్థాయి కమిటీ టన్ను ఇసుక 232 రూపాయల ధరను నిర్ణయించడం జరిగిందన్నారు. ఉచిత ఇసుక విధానంలో మరింత పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పాటించడంతో పాటు ఇసుక సరఫరా పై నిరంతర నిఘా ఉంచాలన్నారు. స్టాక్ యార్డ్లలో ఇసుక సరఫరా, నిల్వలకు సంబంధించిన నివేదికలు ఎప్పటికప్పుడు ప్రదర్శించడంతో పాటు ఆన్లైన్లో ఉంచాలని జాయింట్ కలెక్టర్ నిధి మీనా అన్నారు. కార్యక్రమంలో గనులు భూగర్భ శాఖ సహాయ సంచాలకులు వీరాస్వామి, నందిగామ ఆర్డీవో బాలకృష్ణ ఉన్నారు.

## పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల్లో ఎమ్మెల్యే



**వేటపాలెం, అక్టోబరు16(ఆంధ్రపత్రిక):** మండలంలోని వేటపాలెం పంచాయతీలో బుధవారం నిర్వహించిన పల్లె పండుగ పంచాయతీ వారత్సవాల్లో స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. ఎమ్మెల్యేను దుస్యాలువాతో సత్కరించి బొకే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని, రాబోయే రోజుల్లో మన గ్రామాలు అభివృద్ధి బాటలు వేస్తాయన్నారు. గ్రామ స్వరాజ్యం ఎన్డీఏ సర్కార్ తోనే సాధ్యమవుతుందన్నారు. గ్రామంలో 2 లక్షల ఖర్చుతో సిసి రోడ్డుకు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం రాజేష్ బాబు, పంచాయతీరాజ్ ఏఈ ఎస్ శేషయ్య, పంచాయతీ కార్యదర్శి మోహన్ రంగారావు, టిడిపి నాయకులు భద్రయ్య, పోతురాజు, వెంకటేశ్వర్లు, అందె శ్రీను, షేక్ సుభాని, షమీమ్, తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వివాహ ప్రధానం వేడుకలలో పాల్గొన్న మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగులమూడి రాజు



**కంకిపాడు, అక్టోబరు16(ఆంధ్రపత్రిక):** తాడితోటి వారి వివాహ ప్రధానం వేడుకలలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగులమూడి రాజు పాల్గొన్నారు. మదర్ థెరిసా సేవాసంస్థ ప్రతినిధి, తాడితోటి నరసింహారావు కుమార్తె జోస్ ఫీన్, వివాహ ప్రధానం మహోత్సవ వేడుకలను, గొడవర్రులోని నరసింహారావు స్వగృహం నందు బుధవారం నిర్వహించారు. ఈ వేడుకలలో పాల్గొన్న గోగులమూడి రాజు, పెళ్లి కుమార్తె ను ఆశీర్వదించి, తాడితోటి నరసింహారావు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు పాతూరి చంద్రశేఖర్ , మాల మహానాడు నాయకులు బళ్లారి మురళి, సిరివెళ్ల చిట్టిబాబు, బేతాళ అజయ్ బాబు, గోవాడ బెర్నార్డ్ష, మరియు దళిత నాయకులు బత్తుల కామేశ్వరరావు, గుజ్జుల కోటేశ్వరరావు, తదితరులు పాల్గొని నూతన వధువుకు శుభాశీస్సులు తెలియజేశారు.

ఆంధ్రపత్రిక
స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక -1914
పల్నాడు జిల్లాకు విలేకరులు కావలెను
చిలకలూరిపేట, చిలకలూరిపేట టౌన్, చిలకలూరిపేట రూరల్, చిలకలూరిపేట అర్బన్, నాదెండ్ల, ఎడ్లపాడు, కారంపూడి, పిడుగురాళ్ళ, నూజెండ్ల, మాచర్ల, సత్తెనపల్లి
అన్ని నియోజకవర్గ, మండలాలకు విలేకరులు కావలెను
ఆసక్తి గల వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
CELL NEMBER : 8639287624, 9849998069
EMAIL : ANDHRAPATRIKADAILY@GMAIL.COM

# ప్రజలకు మెరుగైన పారిశుధ్యం అందించేందుకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలి

## నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్



**గుంటూరు ,అక్టోబరు 16(ఆంధ్రపత్రిక):** గుంటూరు నగర ప్రజలకు మెరుగైన పారిశుధ్యం అందించేందుకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టామని, అధికారులు, సిబ్బంది పనితీరు మార్చుకొని విధుల పట్ల అంకిత భావంతో కృషి చేయకుంటే కఠిన చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ స్పష్టం చేశారు. బుధవారం ఉదయం 5:30 గంటలకు పట్టాభిపురం మస్టర్ పాయింట్ ని తనిఖీ చేసి, కార్మికుల హాజరు, సెలవుల నమోదు రిజిస్టర్లను పరిశీలించి, తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగర ప్రజలకు మెరుగైన పారిశుధ్యం అందించడం కోసం 90 రోజుల స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టామన్నారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ద్వారా నగరంలో మార్పు కనిపించాలని, అందుకు తగిన విధంగా అధికారులు, సచివాలయ కార్యదర్శులు, ప్రజారోగ్య కార్మికులు కృషి చేయాలన్నారు. కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పట్టాభిపురం మస్టర్ పాయింట్ లో కార్మికులు సెలవులు తీసుకున్న రోజులకు, రిజిస్టర్ లో నమోదు చేసిన రోజులకు వ్యత్యాసం గమనించి, ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పని విధానంలో మార్పు రావాలని, ప్రజారోగ్య కార్మికులకు ఉదయం 5:30, మధ్యాహ్నం 2:30 గంటలకు మస్టర్ కార్యాలయంలోనే ఐరిష్ ద్వారా హాజరుని కార్యదర్శులు తీసుకోవాలని ఆదేశించారు.

స్పెషల్ శానిటేషన్ పర్యవేక్షణ అధికారులు తప్పనిసరిగా మస్టర్ పరిశీలించడం, క్షేత్ర స్థాయిలో పారిశుధ్య పనులను తనిఖీ చేయాలన్నారు. అనంతరం అరండల్ పేట మెయిన్ రోడ్ డ్రైన్లలో పూడిక తీత పనులను పరిశీలించి, పూడికతీత సమగ్రంగా చేపట్టాలన్నారు. డ్రైన్ల మీద ఆక్రమణలు, ర్యాంప్ లు ఉంటే తొలగించుకోవాలని సదరు యజమానులకు తెలియచేయాలని, వారు స్పందించకుంటే వాటిని పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. లాలాపేటలో పలు ప్రాంతాలను పరిశీలించి డ్రైన్ లు రోడ్ క్రాసింగ్ పాయింట్ల వద్ద కల్వర్ట్ నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని, అంతర్గత డ్రైన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో స్పెషల్ శానిటేషన్ పర్యవేక్షణ అధికారులు సుందర్రామిరెడ్డి, నాగ భూషణం, రమేష్ బాబు, కార్పొరేటర్ చిష్టి, ఏఈ సునీల్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్లు భాస్కర్, ఐజాక్, మనోహర్ బాబు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కైకలూరులో ఎంఎల్ఎస్ పాయింట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జెసి పి.ధాత్రి రెడ్డి





**కైకలూరు,అక్టోబరు 16(ఆంధ్రపత్రిక):**మండలంలోని దాకారం మరియు పేరూరు లోని రేషన్ దుకాణాలను బుధవారం జాయింట్ కలెక్టర్ పి.ధత్రి రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.సదరు దుకాణములు యందు స్టాక్ డిస్ట్రిబ్యూషన్ చేయకుండా దుకాణము వద్దనే ఉంచుట గురించి డీలర్ మరియు ఏం. డి.యు ఆపరేటర్ పై తగు చర్యలు తీసుకోవలని జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు.జెసి వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్. ఏస్.ఏస్.రాజు తదితరులు ఉన్నారు.

# పశ్చిమ నియోజకవర్గ అభివృధికి నిధులు కేటాయించండి

## పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి



**గుంటూరు , అక్టోబరు 16(ఆంధ్రపత్రిక):**గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృధికి కోసం నిధులు కేటాయించండని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను ఎమ్మెల్యే గళ్ళ మాధవి కోరారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి పయ్యావుల కేశవ్ తో ఎమ్మెల్యే గళ్ళ మాధవి భేటి అయ్యారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు సమస్యలు మరియు చేయవలసిన అభివ్రుది కార్యక్రమాలను మంత్రికి ఎమ్మెల్యే గళ్ళ మాధవి వివరించి,ఈ సమస్యల పరిష్కారానికి నిధుల సమస్య అడ్డంకిగా మారిందని, రాజధాని ప్రాంత నగరమయిన గుంటూరులో కనీస మౌలిక సదుపాయాలు కల్పన కోసం నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరగా, మంత్రి పయ్యావుల కేశవ్ సానుకూలంగా స్పందించారు.

# హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయండి

## జై భీమ్ రావ్ పార్టీ అద్దంకి నియోజకవర్గం ఇన్ ఛార్జ్ పులిపాటి హేబేలు



**జె.పంగులూరు, అక్టోబరు 16(ఆంధ్రపత్రిక):** పంగులూరు గ్రామంలోనే గ్రామ సంఘం సహాయకులను తొలగించడం నిలు పుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయమని బాపట్ల జిల్లా జాయింట్ కలెక్ట ర్కు ఉత్తర్వు కాపీలను సమర్పించిన బాపట్ల జిల్లా జె పంగు లూరు మండలం పంగులూరు గ్రామంలోని గోళ్ళ సుభాషిణి, షేక్ మీరాభి వెలుగు గ్రామ సంఘం వివో ఏలు పనిచేస్తున్న వారిని తొలగించడం జరిగింది కూటమి ప్రభుత్వం అధికార మదంతో బాపట్ల జిల్లా జె.పంగులూరు మండలంలో 20మంది విఓఏ లను ఎలాంటి నోటిస్ లేకుండా తొలగించగా, పంగులూ రు గ్రామంలో తొలగింపబడిన ఇద్దరు గ్రామ సంఘం వివో ఏలు ను స్థానిక టిడిపి నాయకులు,వెలుగు అధికారులు ఎన్ని బెదిరింపులకు గురిచేసిన బెదరకుండా, వారి హక్కుల సాధనకై మాజీ న్యాయమూర్తి, ప్రస్తుత హైకోర్టు ప్రముఖ న్యాయవాది జై భీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ ని 05-09-2024న ఆశ్రయించగా ఆంధ్రప్రదేశ్ హై కోర్టు కోర్టు వారు 20-09-2024న వారి విధులకు ఆటంకం కలిగించవద్దని ఉత్తర్వు ఇవ్వడం జరిగింది.రాష్ట్రంలోనే మొట్ట మొదటిగా జై భీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నుండి ఆర్డర్ కాపీని 15-10-2024న తెప్పించడంజరిగింది.ఆ ఇద్దరు విఓఏ లను విధులలో చేర్చుట కొరకు బుధవారం బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ కి కోర్టు ఉత్తరువు కాపీలను సమర్పించడం జరిగింది. డ్వాక్రా వెలుగు వివో ఏ లను తొలగించిన నాటి నుండి ఆర్డర్ కాపీ తెప్పించి జాయింట్ కలెక్టర్‌ని కలిసేంత వరకు అండగా నిలబడిన జై భీమ్ రావు భారత్ పార్టీ అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జి పులిపాటి హేబేలుకు వారి తరఫున న్యాయస్థానంలో వాదనలు వినిపించి గెలిపించిన జై భీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవ స్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్ కి ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు వారికి విఓలు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. రాష్ట్రంలోని వెలుగు డ్వాక్రా వి వో ఏ లకు అండగా జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఉంది అని పులిపాటి హేబేలు తెలి పారు. జాయింట్ కలె క్టర్ ని కలిసిన వారిలో బాధితులు గోళ్ళ సుభాషిని మరియు షేక్ మీరాబి మరియు జై భీమ్ రావ్ భారత్ పార్టీ అద్దంకి నియోజక వర్గం ఇన్చార్జి,పులిపాటి హేబేలు మరియు మంద జోసెఫ్ .

# నేటి నుంచి జరగాల్సిన దూరవిద్య పరీక్షలు వాయిదా

**గుంటూరు ,అక్టోబరు 16(ఆంధ్రపత్రిక):** ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయ దూరవిద్య కేంద్రం గురువారం (17వ తేదీ) నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన యూజీ, పీజీ పరీక్షలను వాయిదా వేసినట్లు దూర విద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి. రామచంద్రన్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా విస్తరించిన అల్పపీడన ద్రోణి వల్ల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈ పరీక్షలను వాయిదా వేసినట్లు తెలిపారు. వాతావరణ పరిస్థితుల అనుకూలించని నేపథ్యంలో 17వ తేదీ నుంచి జరగాల్సిన మొదటి సెమిస్టర్, మూడవ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేశామని, ఈనెల 27 నుంచి జరగాల్సిన రెండవ సెమిస్టర్, నాలుగవ సెమిస్టర్ పరీక్షలు యధావిధిగా కొనసాగుతాయని పేర్కొన్నారు . అలాగే వాయిదా పడ్డ 1వ, 3వ సెమిస్టర్ పరీక్షలు నవంబర్ 17వ తేదీ నుంచి నిర్వహిస్తామని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల కోఆర్డినేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్ లు విద్యార్థులకు ఈ సమాచారం చేరవేయాలని ఆదేశించారు.

# పల్లె పండగతో గ్రామాల అభివృద్ధి

## ఏపీవో గాయత్రి



**అద్దంకి, అక్టోబరు 16(ఆంధ్రపత్రిక):**పల్లె పండగ తో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఏపీవో గాయత్రి తెలిపారు బుధవారం పల్లె పండగ వారోత్సవాలలో భాగంగా పేరాయపాలెం కుంకుబాడు కొటికలపూడి గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు ఎంపీడీవో సింగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన పల్లె పండగ వారోత్సవాలలో భాగంగా గ్రామపంచాయతీ ల నందు సిసి రోడ్లు గోకులాల నిర్మాణం ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టబోయే పనుల గురించి గ్రామ ప్రజలకు వివరించడం జరుగుతుందని అన్నారు ఈ అభివృద్ధి పనులను సంక్రాంతి లోపే పూర్తి చేయాలని అధికారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సింగయ్య ఏపీఓ గాయత్రి పంచాయతీ రాజ్ ఏ ఈ వెంకటేశ్వర్లు సచివాలయ సిబ్బంది ఉపాధి హామీ పథకం సిబ్బంది గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# సాంప్రదాయ వంటలను డిజిటలైజ్ చేయండి

## విజ్ఞాన్స్‌లో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం

### తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ జనరల్ మేనేజర్ ఎన్‌వీ క్రిష్ణ ప్రసాద్ పోలిశెట్టి



**గుంటూరు ,అక్టోబరు 16(ఆంధ్రపత్రిక):** విద్యార్థులందరూ మీ ఇంట్లో ఉండే అమ్మమ్మల దగ్గర నుంచి వారి తరంలో సాంప్రదాయ వంటలను ఎలా తయారుచేసే వాళ్లో తెలుసుకుని, ఆ విధానాన్ని డిజిటలైజ్ చేసి భవిష్యత్ తరాలకు అందించాలని తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ జనరల్ మేనేజర్ ఎన్‌వీ క్రిష్ణ ప్రసాద్ పోలిశెట్టి పిలుపునిచ్చారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్, ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం ప్రపంచ ఆహార దినోత్సవాన్ని " రైట్ టు ఫుడ్ ఫర్ ఏ బెటర్ లైఫ్ అండ్ బెటర్ ఫ్యూచర్" అనే ఇతివృత్తంతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ జనరల్ మేనేజర్ ఎన్‌వీ క్రిష్ణ ప్రసాద్ పోలిశెట్టి మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజలకు ప్రొటీన్‌లు కలిగిన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో రెండు తెలుగు రాష్ట్రాలలో 70 సంవత్సరాలకు పైబడిన మహిళలను సంప్రదిస్తే వారు వివిధ రకాలైన వంటల తయారీ విధానాలను తెలియజేసారని పేర్కొన్నారు. ఈ వంటల తయారీ విధానం ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా ఉందని వెల్లడించారు. అందులో ఇప్పటి తరం వారికి కొన్ని వంటలు కూడా తెలియకపోవడం చాలా బాధాకరమన్నారు. అందుకని విద్యార్థులు మీ ఇంట్లో ఉన్న అమ్మమ్మల దగ్గర నుంచి సాంప్రదాయ ఆహారపు అలవాట్లను భవిష్యత్ తరాలకు అందజేయాల్సిన బాధ్యతను తీసుకోవాలన్నారు. ప్రస్తుతం అందరూ " హీట్ అండ్ ఈట్" కాన్సెప్ట్‌కు అలవాటు పడుతున్నారని, ఈ విధానం వలన దీర్ఘకాలంలో అనారోగ్య సమస్యలకు గురవుతారని పేర్కొన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడు ఆరోగ్యంగా ఉండాలన్నారు. అందుకు మంచి ఆహారం, వ్యాయామం, నిద్ర అవసరమని తెలిపారు. ఆరోగ్యంగా ఉండి, శ్రద్ధగా చదువుకునే విద్యార్థులు జీవితంలో ఏ అవకాశాన్నయినా అందిపుచ్చుకోగలరని, ఉన్నత శిఖరాలను చేరుకోగలరని వివరించారు. ప్రధానంగా నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని వారి వారి రంగాల్లో చోటు చేసుకుంటున్న నూతన ఆవిష్కరణలపై పట్టు సాధించగలిగిన ప్రతి విద్యార్థి అద్భుతమైన విజయాలను సొంతం చేసుకుంటారని తెలిపారు. జీవితంలో చివరి నిమిషం వరకు ఏదో ఒకటి కొత్తది నేర్చుకోవడానికి నిత్య విదార్థిలాగా ఉండాలన్నారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ ఆకలి, పేదరికం, పోషకాహార లోపం వంటి సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యాలుగా విద్యార్థులు నిర్దేశించుకోవాలన్నారు. సమాజంలో ఆకలి, కడుపు నిండా భోజనం లేకుండా ఉన్నవారికి సాయం చేయడంపై దృష్టి సారించాలన్నారు. అంతేకాకుండా ప్రజలందరికీ ఆహారం ప్రాముఖ్యత, ఆహార భద్రత, పోషకాహార ఆవశ్యకత, సక్రమమైన ఆహారం తీసుకోవడం వలన కలిగే లాభాల గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రపంచ ఆహార దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు క్విజ్, డిబేట్, రిసెపీ రెవెల్యూషన్, పేపర్ ఎక్స్‌పో, పోస్టర్ డిస్‌ప్లే, ఫుడ్ ఫీస్ట్, సెన్స్ ద బెన్స్, యాక్ట్ ఎన్ యాక్ట్, గెట్ ద హింట్స్, ట్రెజర్ హంట్ వంటి పోటీలను నిర్వహించారు. అనంతరం పోటీలలో సత్తాచాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నత విద్యా ఆర్జెడి2 సందర్శన



**బంటుమిల్లి,అక్టోబరు 16(ఆంధ్రపత్రిక):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఉన్నత విద్య జోన్ 2, రాజమహేంద్రవరం ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ డాక్టర్. ఎస్.శోభారాణి సందర్శించారు. కళాశాలకు సంబంధి,ంచిన అన్ని రకాల రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం కళాశాలలో తరగతి గదుల్ని పరిశీలించారు. తదనంతరం విద్యార్థులను ఉద్దేశించి తగినటువంటి సలహాలను, సందేశాన్ని ఇస్తూ దిశా నిర్దేశనం చేశారు. తరువాత అధ్యాపకులతో సమావేశమై కళాశాలలో నిర్వహించాల్సిన విధులను గురించి తగిన సూచనలు చేశారు.కళాశాలలో ఉన్నటువంటి మౌలిక సదుపాయాల్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది చేస్తున్న సేవలను కొనియాడారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న పెడన వైసిపి ఇంచార్జ్ ఉప్పాల రాము..



**కృత్తివెన్ను,అక్టోబరు 16(ఆంధ్రపత్రిక):** పలు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన పెడన నియోజకవర్గ ఇన్చార్జ్ ఉప్పాల రాము. కృత్తివెన్ను మండలం, చినగొల్లపాలెం గ్రామ వాస్తవ్యులు కొల్లాటి మహాలక్ష్మడు, దుర్గ దంపతుల కుమార్తె వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులనుఆశీర్వదించారు.

పామర్రు నియోజకవర్గం మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలో జరిగిన లుక్కా వారి వివాహ వేడుకలు పాల్గొన్నారు. బంటుమిల్లి మండలం అర్తమూరు వైసీపీ నాయకులు బొర్రా రాంబాబు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వ దించిన పెడన నియోజవర్గ ఇన్చార్జి ఉప్పాల రాము. ఈ కార్యక్రమాల్లో వైసీపీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# జిల్లాలో ప్రారంభమైన నట్టల నివారణ కార్యక్రమం



**పెడన ,అక్టోబరు 16(ఆంధ్రపత్రిక):** గొర్రెలు మేకలకు నట్టల నివారణ కోసం చేపట్టిన కార్యక్రమం కృష్ణా జిల్లాలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని గోపువానిపాలెంలో సర్పంచ్ వాలిశెట్టి చంద్ర రేఖ ప్రారంభించారు.ఈనెల 31వ తేదీ వరకు ఈ కార్యక్రమం గ్రామాల్లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరగనుంది. జిల్లాలో 1,31520 గొర్రెలు 24295 మేకలు ఉన్నాయి వీటన్నిటికీ నట్టల నివారణకు గాను డి వార్మింగ్ మెడిసిన్ సంబంధిత ఆసుపత్రులకు ఇప్పటికే తరలించారు. గొర్రెలు మేకలు నివసించే ప్రాంతాల ఆధారంగా సంబంధిత డాక్టర్లు జీవాలకు నట్టలను బట్టి తగు నివారణ మందులను ఇండెంట్ గా పెట్టడం జరిగింది. ఇండెంట్ గా పెట్టిన మందులు ఆధారంగా నట్టల నివారణ మందులను సరఫరా చేయడం జరిగింది.

కొన్ని జీవాలలో టేప్ వార్మ్ఃు ఎంఫీ స్టామ్స్ రౌండ్ వామ్స్ సంక్రమించినపుడు ఎదుగు దల తగ్గడం జరుగుతుంది. వీటి వ్యాప్తి కారణంగా జీవాలలోబరువు తగ్గిపోవడం కనిపిస్తుంది. జీవాల యజమానులు ఆర్థికంగా నష్టపోవలసి ఉంటుంది. ఈ కారణం చేత రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు వైద్య శాఖ అధికారి డా.నరసింహులు కోరారు. గొర్రెలు మేకలు కోపరేటివ్ సొసైటీ జిల్లా డైరెక్టర్ గోవాడ రమేష్ పశువర్ధక శాఖ సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకి కాలుష్య రహిత నగరానికి నిపుణులతో సమావేశం

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ,అక్టోబరు 16(ఆంధ్రపత్రిక):** విజయవాడలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు, కాలుష్య రహిత నగరానికి ఆ ఆ రంగం నిపుణులతో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ప్రధాన కార్యాలయంలో తమ చాంబర్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేస్ట్ వాటర్ ప్రాసెస్,పారిశుద్ధ్య నిర్వహణ మరియు నగరాభివృద్ధి దిశగా చర్చించారు. కాలుష్య రహిత సమాజానికి తీసుకోవాల్సిన చర్యలు, పారిశుధ్య నిర్వహణకి మెరుగైన వసతులు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో కాస్మిక్ హిలోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఢిల్లీ, కేజీ ఎంపీ పార్ట్నర్స్, ఎస్ ఈ (ప్రాజెక్ట్స్) సత్య కుమారి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్చార్జ డాక్టర్ సురేష్ బాబు ఎకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

# ప్రగతి బాటలో పల్లెలు - గ్రామాల్లో ఘనంగా పల్లె పండుగ





**గ్రామాల్లో డప్పు వాయిద్యాలతో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు ఘన స్వాగతం - పలు గ్రామాల్లో సీసీ రోడ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు**

**తిరువూరు ,అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** ఎన్డీయేమహా కూటమి ప్రభుత్వ పరిపాలనలో పల్లెలు ప్రగతి బాట లో పడుతున్నాయని తిరువూరు నియోజవర్గం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. తిరువూరు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. పల్లె పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో రహదారుల అభివృద్ధి ఏమాత్రం పట్టించుకోలేదని దాని కారణంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.

కాని కూటమి ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పంచా యతీలకు స్వయం ప్రతి పత్తిని. కల్పిస్తుందన్నారుతిరువూరు నియో జవర్గంలో ప్రతి పల్లె ప్రగతి బాటను పట్టించేందుకు అన్ని విధాల చేయూత నిచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త మనుబోలు శ్రీనివాసరావు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు సత్వర్యమే న్యాయం చేయాలి




**బాపట్ల, అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులైన వారికి సత్వరమే న్యాయం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం జిల్లాస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. ఎస్సీ, ఎస్టీలకు జనన ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డులు తప్పనిసరిగా మంజూరు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. చట్టం కింద నమోదైన కేసుల దర్యాప్తు వేగంగా కొనసాగించాలని పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు. రేషన్ కార్డులు లేని వారిని గుర్తించి వారి చేత ఆన్ లైన్ లో దరఖాస్తులు చేయించాలన్నారు. గడిచిన పది నెలలో ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద బాపట్ల జిల్లాలో 86 కేసులు నమోదయ్యాయన్నారు. ఇప్పటివరకు 68 కేసులలో బాధితులకు రూ.33 లక్షలను పరిహారం కింద నగదు పంపిణీ చేశామన్నారు. ప్రాథమిక దర్యాప్తుతో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. మూడు కేసుల దర్యాప్తునకు హైకోర్టు స్టే ఇచ్చిందన్నారు. పాత ప్రకాశం పరిధిలోని 138 కేసులు బాపట్ల జిల్లా పరిధిలోకి రాగా అవన్నీ కోర్టు పరిధిలోనే పెండింగ్ లో ఉన్నాయన్నారు. బాధితులకు మేలు చేయడానికే చట్టాలు ఉన్నాయని చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య తెలిపారు. బాధితులకు సత్వరమే పరిష్కార మార్గం చూపకపోవడంతో అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రాజీపడుతున్న కేసులలో బాధితులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మానవతా దృక్పథం కలిగి చిత్తశుద్ధితో అధికారులు పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఎస్సీ ఎస్టీ బాధితుల కొరకు రూపొందించిన చట్టాలను పక్కాగా అమలు చేయాలని, సత్వరమే న్యాయం చేయాలని కమిటీ సభ్యులు కట్టా శ్రీనివాసరావు, జి రాజారావు, పి ప్రసాద్ రావు, టి సురేష్, జి నాగమణి కోరారు. కేసులను తక్షణమే దర్యాప్తు చేసి మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ కాలనీలలో స్మశాన భూములు, వీధి విద్యుత్ దీపాలు, రహదారులు, కాలువలు నిర్మించాలని విన్నవించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ సిహెచ్ సత్తిబాబు జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని జె రాజాదెబోరా, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, డిఎస్పిలు, తదితరులు పాల్గొన్నారు.

# పూలు కూరగాయలు సాగు రైతులకు ప్రోత్సాహం



**కొరిశపాడు/ అద్దంకి అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** పూలు కూరగాయల సాగు రైతులకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు ఉద్యాన శాఖ అధికారిణి ఎస్ దీప్తి తెలిపారు.నాగులపాడు మరియు వేలమూరిపాడు గ్రామాలలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ కూరగాయలు సాగు చేయు రైతులకు ఎకరాకు 8 వేలు రూపాయలు ,పూల సాగు చేయు రైతులకు ఎకరాకు 6200 రూపాయలు ప్రోత్సా హం అందిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమం లో మండల వ్యవసాయాధి కారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ ఈ రోజు తో అన్ని రైతు సేవా కేంద్రాలలో ఈ పంట సామాజిక తనిఖీ మరియు గ్రామ సభ నిర్వహించి తుది జాబితాను విడుదల చేస్తున్నట్లు తెలిపారు.వర్షాలకు పొలాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు.కార్యక్రమం లో సర్పంచ్ గోపనబోయిన అంజయ్య,వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకురాలు అనూష పాల్గొన్నారు.

# కత్తి యుద్ధ పోటీలలో ప్రతిభ



**నూజివీడు, అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి స్థానిక ఎస్ వి పబ్లిక్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న నైనవరపు సూర్యప్రభ అండర్ 14 విభాగంలో కత్తి యుద్ధ పోటీలలో అసాధారణ ప్రతిభ కనబ రిచిందని ఈమె నంద్యాలలో జరగబోయే జిల్లా పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నదని స్కూల్ కరస్పాండెంట్ ఎస్వీ రెడ్డి తెలియజేశారు ఈ సందర్భంగా సూర్య ప్రభలు ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

# చిన్నగంజాం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

## లోతట్టు ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**వరద నీటి ప్రవాహాన్ని దాటే ప్రయత్నం చేసి ప్రమాదాలకు గురికావద్దు-అక్రమ మద్యం విక్రయాలను కట్టడికి పటిష్ట చర్యలు-కోడి పందేలు, పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా-మరింత సమర్ధవంతంగా పెట్రోలింగ్/ గస్తీ విధులు**

**బాపట్ల ,అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** వరద నీటి ప్రవాహాలను దాటే ప్రయత్నం చేసి ప్రమాదాలకు గురికావద్దని జిల్లా ఎస్పీ తుషార్ దూడి ప్రజలకు సూచించారు. బుధవారం జిల్లా ఎస్పీ చీరాల సబ్ డివిజన్ పరిధిలోని చిన్నగంజాం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, క్రైమ్ రికార్డులను తనిఖీ చేశారు. వరద పరిస్థితుల గురించి ఆరా తీసారు. స్టేషన్ పోలీస్ సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడి, వారు నిర్వహిస్తున్న విధులు, శాఖాపరంగా ఉన్న సమస్యలను అడిగితెలుసుకున్నారు.

ఎస్పీ పోలీస్ అధికారులతో మాట్లాడుతూ అల్పపీడనం కారణంగా గత రెండు రోజుల నుండి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని ముంపునకు గురవడానికి అవకాశం ఉన్న ప్రదేశాలు, వరద నీటి ప్రవాహంతో పొంగి పొర్లుతున్న బ్రిడ్జిలు, కల్వర్టులు, రోడ్డు మార్గాల గురించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. వరద నీరు బ్రిడ్జిలు, కల్వర్టులు, రోడ్ల పై నుండి ప్రవహిస్తుంటే ప్రజలు వాటిని దాటి వెళ్ళకుండా తగిన చర్యలు తీసుకొని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ లోతట్టు ప్రాంతాలలో ఉండే ప్రజలను సురక్షితమైన పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞాన్ని వినియోగించుకొని గస్తీ,పెట్రోలింగ్ విధులు మరింత సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. అప్పుడే దొంగతనాలు ఇతర నేరాలను చాలావరకు నియంత్రించవచ్చునన్నారు. పేకాట, కోడి పందాలు ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రాంతాలపై నిఘా ఉంచాలన్నారు. చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికలను ఎప్పటికప్పుడు గమ నిస్తూ ఉండాలని, వారు ఏం చేస్తున్నారు, ఎటువంటి వ్యక్తులను కలుస్తున్నారు, మరల నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నదా వంటి సమాచారాన్ని తెలుసుకొని, నేరాలకు పాల్పడకుండా కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. మద్యం అక్రమ రవాణా, విక్రయాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతంగా నిర్వహించి కేసుల పెండేన్సీని తగ్గించాలన్నారు. వీక్లీ ప్లాన్ ఆఫ్ యాక్షన్ ను సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. పల్లెనిద్ర, విజిబుల్ పోలీసింగ్, వాహన తనిఖీలు, డాబాలు, హోటళ్ళు, లాడ్జి ల తనిఖీలు, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించడం వల్ల నేరాలను తగ్గించవచ్చన్నారు. ప్రజలకు, విద్యార్థులకు గంజాయి, ఇతర మత్తు పదార్థాల వలన కలిగే దుష్ప్రభావాల గురించి, ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు జరుగుతున్న తీరును గురించి వివరించి వారిలో చైతన్యం తీసుకురావాలని సూచించారు.

ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో గత రెండు రోజుల నుండి జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయన్నారు. కొన్ని చోట్ల వరద నీరు కల్వర్టులు, బ్రిడ్జి లు, రోడ్ల పై నుండి ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయన్నారు. ఆ ప్రదేశాలలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఉధృతంగా ప్రవహించే వరద నీటి ప్రవాహాలను దాటే ప్రయత్నం చెయ్యవద్దన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ప్రజలకు సూచించారు. వరద నీటి ముంపునకు గురవడానికి అవకాశం వున్న ప్రాంతాలలోని ప్రజలు సురక్షితమైన పునరావాస కేంద్రాలకు తరలివెళ్ళాలని ప్రజలకు సూచించారు.

అల్పపీడనం వాయుగుండంగా బలపడి ఒదని, గురువారం ఉదయం తీరం దాటే అవకాశం ఉందన్నా రు. అప్పటివరకు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వీలైనంత వరకు ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచిం చారు. ప్రజలు ఎవ్వరు అధైర్య పడవద్దని, ఏదైనా సమస్య ఎదురైతే సంబంధిత పోలీస్ అధికారులకు, లేదా డయల్ 100, 112 నంబర్లకు కాల్ చేసి తెలపాలన్నారు. ప్రజలకు అండగా సహాయ సహకారాలు అందించడానికి జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఇంకొల్లు సిఐ వై.వి.రమణయ్య, చిన్నగంజాం ఎస్.ఐ ఎస్.రమేష్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం షాపుల లాటరీ పేదలను లూటీ చేస్తుంది



**ఎ. కొండూరు, అక్టోబరు 16 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నూతన మద్యం పాలసీ రాష్ట్ర ఖజానా నింపవచ్చునేమోగాని సామాన్య ప్రజల బ్రతుకులు చిద్రమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి హరినాథ్ విమర్శించారు బుధవారం ఆంధ్రపత్రిక విలేకరితో మాట్లాడుతూరాష్ట్రంలో తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సైతం మద్యం షాపుల లాటరీలో నిమగ్నమయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దిగజారటం హేయమైన చర్యగా హరినాథ్ పేర్కొన్నారు. ప్రజల బలహీనతను సొమ్ము చేసుకొని రాష్ట్ర ఖజానాన్ని నింపాలనుకోవడం ప్రజలకు ద్రోహం చేసినట్లే అవుతుందన్నారు. మద్యం వ్యాపారులంతా సిండికేట్ అయి లాటరీలో పాల్గొన్న విషయం స్పష్టమైందన్నారు. పాటల్లో షాపులు దక్కని అధికార పార్టీ శాసనసభ్యులు మంత్రులు పాటదారులపై బెదిరింపులకు పాల్పడటం మొదలైందన్నారు. 89,882 మంది దరఖాస్తు చేసుకున్నారని ఒక్కొక్కరి నుండి రెండు లక్షల చొప్పున వసూలు చేశామని నాట్ రిఫండ్డబుల్ పైకం ప్రభుత్వ ఖజానాకు 1798 కోట్లు చేరిందని సంబర పడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న మహిళలపై అత్యాచారాలు హత్యలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించేది మద్యం అని క్రైమ్ రిపోర్ట్ లో సైతం వాస్తవాలు వెల్లడిస్తుంటే మద్యాన్ని ప్రోత్సహించటం సమంజసం కాదని హరినాథ్ విమర్శించారు. మహిళలు వేల సంఖ్యలో అదృశ్యం అయ్యారని గుండెలు బాదుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నోరు మెదపడం లేదన్నారు. మహిళలకు 10.2% , అంటే 350 షాపులు కేటాయించామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మద్యం షాపుల విక్రయాలకు మహిళల పేర్లువాడుకోవటం బాధాకరమన్నారు. వారి ఆర్థిక అభివృద్ధి కోసం మహిళలకు చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకునేందుకు సబ్సిడీ లోన్ లు మంజూరు చేస్తే బాగుంటుందని హరినాథ్ కోరారు.

# రైతులు అప్రమత్తంగా ఉండాలి

## మండల వ్యవసాయ అధికారి కుమారి



**బల్లికురవ, అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** తుఫాను కారణంగా పంటలు సాగు చేసిన రైతులు అప్రమత్తంగా ఉండాలని పొలంలో నీళ్లు నిలబడకుండా ఇప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కుమారి రైతులకు సూచించారు. కొమ్మినేని వారిపాలెం, వైదన లో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో వ్యవసా యాధికారి కుమారి వరిలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. నారుమడిలో నారు పీకడానికి వారం రోజుల ముందు కార్బోఫురాన్ 3%+% గుళికలు సెంట్ కి 160 గ్రాముల చొప్పున వేసుకోవడం, నారు కొనలు తుంచి నాటడం, కాలిబాటలు తీయడం వలన పురుగు ఉధృతి తగ్గుతుందన్నారు. రసాయనిక, సేంద్రియ ఎరువులు సమపాళ్ళలో వాడుకోవాలన్నారు. కేవలం రసాయనిక ఎరువులే అధికం గా వాడటం వలన చీడ పీడలు ఎక్కువ అవుతాయని తద్వారా పురుగు మందులపై ఖర్చు పెరుగుతుందని చెప్పారు. వరి, మొక్కజొన్న విత్తే ముందు దుక్కిలో జింక్ సల్ఫేట్ ఎకరాకు 20 కేజీ లు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యమ్ పి టి సి సభ్యులు మిన్నేకంటి రామారావు, విఏఏ వెంకాయమ్మ, పవన్ సాయి, పశు సంవర్ధక సహాయకులు సాయి, రైతులు పాల్గొన్నారు.

# అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్న కిరాణా షాపు యజమాని అరెస్ట్



**వేటపాలెం, అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** అక్రమంగా మద్యం అమ్మకాలు, నిల్వలు చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని వేటపాలెం ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని చల్లారెడ్డి పాలెం పంచాయతిలో కిరాణా షాపు యజమాని రాయల్ స్టాగ్ 120 క్వార్టర్ బాటిల్స్ ను నిల్వ చేసి అక్రమంగా అమ్మకాలు నిర్వహిస్తున్నడన్న పక్క సమాచారంతో దాడి నిర్వహించి బాటిల్స్ తో సహా వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగిందిందని ఎస్ఐ తెలిపారు. ముద్దాయిను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. ఎవరైనా అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన, అక్రమంగా అమ్మకాలు జరుపుతున్న సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. రైడ్ లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బల్లికురవ మండలంలో అధిక వర్షపాతం నమోదు



**బల్లికురవ, అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాల్లో వాయు గుం డం ప్రభావంతో గడిచిన మూడు రోజుల నుంచి ఎడ తెరిపి లేకుండా వర్షాలు పడుతున్నాయి ప్రజ లందరూ అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప ఇల్ల నుంచి బయటకు రావద్దని, అధికారులందరూ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్య ంగా రైతులు పంటలకు సంబంధించిన తగు సూచనలు అందించాలని, బుధవారం అద్దంకి ఎమ్మెల్యే రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించా రు. బాపట్ల జిల్లా పరిధిలో గడిచిన 24 గంటల్లో కురిసిన వర్షాలకు బల్లికురవం మండలంలోని అత్యధికంగా వర్షపాతం నమోదైనట్లు అధికారులు ప్రకటించారు. బల్లికురవ 2.2, సంతమాగులూరు 21.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాక మార్టూరు 4.0, యద్దనపూడి 1.2, పర్చూరు 2.8, ఇంకొల్లు 6.4, అద్దంకి 11.2, కొరిశపాడు 14.2 మీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

# దివ్యాంగులకు అభ్యసన సామర్థ్యాలపై అవగాహన




**నూజివీడు ,అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి స్థానిక ఎంపీపీ ఎస్ మెయిన్ స్కూల్ లో గల దివ్యాంగుల కేంద్రం ( భవిత) లో డిస్లెక్షియా అవేర్నెస్ మాసంలో భాగంగా మండల విద్యాధికారి2 కే ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో దివ్యాంగుల అభ్యసన సామర్థ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందకుమార్ మాట్లాడుతూ తమ చిన్నారులకు మానసిక రుగ్మత లు కలిగిన వారిని కవిత సెంటర్లో చేర్పించాలని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఫిజియో థెరపిస్ట్ ప్రశాంతి, ఝాన్సీ రాణి, బి రజిని, అంగన్వాడి సిబ్బంది ,దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దీపావళి బాణా సంచా దుకాణాల ఏర్పాటుకు స్థల పరిశీలన



**బాపట్ల, అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** రానున్న దీపావళి సందర్భంగా బాణా సంచా విక్రయాలు చేసుకునేందుకు దుకాణాల ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించిన అధికారులు.బుధవారం మునిసిపల్ కమిషనర్ జీ. రఘునాథ్ రెడ్డి అగ్నిమాపక శాఖ అధికారులతో కలసి స్థానిక మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్ ను పరిశీలించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు చర్చ జరిపారు. టపాసులు కొనుగోలు చేయడానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తీసుకొనే జాగ్రత్తలు గురించి పోలీస్ ఫైర్ అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఫైర్ ఆఫీసర్ .వై.వెంకటే శ్వర రావు, పట్టణ ప్రణాళిక అధికారి .యస్.మల్లిఖార్జున రావు , టౌన్ సర్వేయర్ డి. మాధవి ,ఫైర్ సిబ్బంది, పాల్గొన్నారు.

# మద్యం షాపు వద్దు... ఆడబిడ్డల భద్రతే ముద్దు





**వేటపాలెం, అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** నివాసాల మధ్య మద్యం షాపుల ఏర్పాట్లను వ్యతిరేకిస్తూ బుధవారం వేటపాలెం గ్రామంలో పలుచోట్ల ఆందోళనలు నిర్వహించారు. వేటపాలెం గ్రామానికి ఐదు మద్యం షాపులు కేటాయించిన సంగతి అందరికీ విధితమే. ఐతే గ్రామంలో ఎటువంటి ఖాళీ స్థలాలు లేకపోవడంతో జనావాసాల మధ్య గుత్తేదారులు మద్యం షాపుల ఏర్పాటుకు చర్యలు చేపట్టడంతో ఒక్కసారిగా అక్కడి ప్రజలు రోడ్లపై కూర్చొని మద్యం షాపు వద్దు ఆడబిడ్డల భద్రతే ముద్దు అనే నినాదాలతో ఓరుగంటి రెడ్డి స్ట్రీట్, ఇస్లాంపేట ప్రాంతాల్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో నివసిస్తున్న తమ ఇళ్ల వద్ద మద్యం షాపులు పెట్టి ఇబ్బందికరంగా చేస్తున్నారని, మందుబాబుల ఆగడాలు పెరిగే అవకాశం ఉందని వీటిని జనావాసాలకు దూరంగా మార్చాలని కోరుతున్నట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఎలాంటి ఘర్షణలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

# రాష్ట్రంలో గాడి తప్పిన వ్యవస్థలను గాడిలో పెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: కాగిత





**బంటుమిల్లి, అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** బంటుమిల్లి మండలం నాగేశ్వరావుపేట, మల్లేశ్వరం గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని సిమెంట్ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ . నాగేశ్వరావుపేట పంచాయితీలో రైతు భరోసా కేంద్రం, సచివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల పాటు రాక్షస పాలన చూసిన ప్రజలు.......నేడు కూటమి ప్రభుత్వ ప్రజా పాలన చూస్తున్నారు అని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కష్టపడతానని పేర్కొన్నారు.రాబోవు ఐదేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తానని, ముఖ్యంగా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం మరియు రోడ్ల అభివృద్ధిపై దృష్టి పెడతానని పేర్కొన్నారు. రాష్ట్రంలో కుప్ప కూలిన వ్యవస్థలను గాడిలో పెడుతూ రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతరం పనిచేస్తున్నారని కూటమి పార్టీల నాయకులు పేర్కొన్నారు.

ఉచిత ఇసుక, గ్యాస్ బండలు, అమ్మ ఒడి, తదితర పథకాల గురించి వైసిపి నాయ కులు చేసే విష ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని, మేము సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకుని వెల్లి ఎన్ని కలలో గెలవడం జరిగిందని, ప్రజల నమ్మకాలను ఒమ్మి చేయకుండా ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నికలలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరు స్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త పంచ కర్ల సురేష్, బంటుమిల్లి మండల టిడిపి ప్రెసిడెంట్ కూనపు రెడ్డి వీరబాబు, బొర్రా కాశి, తాతామహాలక్ష్మి, దాసరి కరుణ జ్యోతి, రేవు గోపాలకృష్ణ, ఇల్లూరి లీలా కృష్ణ, ర్యాలీ సత్యనారాయణ, ఆకునూరి రత్నం, పిన్నింటి రత్తయ్య, బాజాన్, నజీర్ తదితర కూటమి నాయకులు, కార్యకర్త లు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**బాపట్ల ,అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్ర వర్మ.బుధవారం బాపట్ల మండలం మర్రిపూడి గ్రామంలో సిసి రోడ్డు శంఖుస్థాపన చేశారు.తదుపరి అప్పికట్ల గ్రామంలో లో సిసి రోడ్డు శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కర్లపాలెం మండలం బుద్దాం గ్రామంలో సిసి రోడ్డు శంఖుస్థాపన చేశారు. దమ్మన్నవారి గ్రామం పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని సిసి రోడ్డు శంఖుస్థాపన చేశారు.పిట్టలవానిపాలెం మండలం మంతెనవారిపాలెం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఆయా కార్యక్రమంలో ఎంఆర్.ఓ మెహర్ కుమార్,ఎంపిడిఓ సత్యనారాయణ, పి.ఆర్.ఎ.ఈ రఘు, గ్రామ పార్టీ అధ్యక్షులు మురళి,వెంకటపతిరాజు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ,డి ఎల్ డి వో సువార్తమ్మ, ఎంపిడిఓ బాబురావు,పిఆర్ఎఈ మోహన్ రావు,మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, ఇనగంటి గాంధీ, రమేష్ రెడ్డి,అంజి రెడ్డి రోశి రెడ్డి,సుబ్బరాజు, గ్రామ సర్పంచ్ గుత్తికొండ రజిని-రాజేష్, ఇనగంటి గాంధీ,పిడి.విజయలక్ష్మి, ఈ.ఓ.పి.ఆర్.డి.ఐనంపూడి శ్రీనివాసరావు,ఎం.పి.డి.ఓ అద్దూరి శ్రీనివాసరావు,పంచాయతీరాజ్ ఏఈ రమేష్,గ్రామ సర్పంచ్ ముసలయ్య నాయకులు,కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# సమ్భవ్ హ్యాకథాన్ 2024ను ప్రారంభించిన అమెజాన్

**గుంటూరు,అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** ఈ-కామర్స్‌లో భారతీయ చిన్న, మధ్యస్థ వ్యాపారాల కోసం నెక్ట్ జెన్ టెక్, ఏఐ శక్తితో కూడిన ఆవిష్కరణలను రూపొందించడానికి సమ్భవ్ హ్యాకథాన్ 2024ను ప్రారంభించినట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది. ఈ హ్యాకథాన్ భారతదేశంలో జరిగే సంస్థ యొక్క ప్రధాన వార్షిక శిఖరాగ్ర సదస్సు యొక్క ఐదవ ఎడిషన్ అయిన అమెజాన్ సమ్భవ్ 2024కి లీడ్ అప్‌లో భాగంగా ఉంది. భారతదేశం యొక్క డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి దోహదపడేందుకు భారతదేశం అంతటా ఆవిష్కర్తలను ఆహ్వానిస్తుంది. దీని కోసం స్టార్టప్ ఇండియా, డీపీఐఐటీ, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్ఐఎఫ్) ఇండియా, ఎన్ఐఎఫ్ ఇంక్యుబేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కౌన్సిల్ తో అమెజాన్ భాగస్వామ్యం కుదుర్చుకుంది.

# ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం వేడుకలు





**బాపట్ల ,అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** ఆచార్య ఎన్జీ రంగా విశ్వ విద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో ప్రపంచ ఆహార దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మొఘల్. సర్దార్ బేగ్ అధ్యక్షతన కళాశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంవత్సరం "ఆహారం అందరి హక్కు" అనే నేపథ్యం మీద కళాశాల విద్యార్థులకు వ్యాసరచన , ముగ్గుల పోటీలు జరిగాయి. కళాశాల విద్యార్థులు తయారు చేసిన వివిధ చిరు ధాన్యాలు, పాలు, పండ్లు, మాంసం, మసాలా దినుసులు తృణధాన్యాల ఆధారిత పోషక పదార్థాల ప్రదర్శన నిర్వహించారు. వాటి పట్ల అవగాహన కల్పించే రీతిగా వివిధ స్టాళ్ళు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా పి.ఎన్.వి కృష్ణ ప్రసాద్ తెనాలి డబల్ హార్స్ గ్రూప్ జనరల్ మేనేజర్ విశిష్ట అతిథిగా డాక్టర్ జాగర్లముడి లక్ష్మీ, అసోసియేట్ డీన్ రిటైర్డ్, సి.సి.ఎస్సి ,గుంటూరు గౌరవ అతిథిగా డాక్టర్ పి. ప్రసూన రాణి, అసోసియేట్ డీన్ వ్యవసాయ కళాశాల, డాక్టర్ డి.డి స్మిత్, అసోసియేట్ డీన్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంవత్సరం ఆహార దినోత్సవ ప్రాధాన్యతను ఆహార భద్రతను మెరుగుపరచడానికి ఆహారం వృధా తగ్గించడం మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం ముఖ్యమని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. సర్దార్ బేగ్ తెలిపారు. వ్యవసాయం యొక్క తుది ఉత్పత్తి విలువ జోడించిన ఉత్పత్తులకు మెరుగు చేసే బాధ్యత ప్రతి ఆహార సాంకేతిక నిపుణుడికి ఉందన్నారు. కళాశాల విద్యార్థులకు తమ పాత్రను తెలియజేసే విధంగా డాక్టర్ సి.హెచ్. వి.వి సత్యనారాయణ తెలిపారు. మన భారతదేశం ప్రపంచ దేశానికి అన్నపూర్ణగా మారుతుందన్నారు. ప్రస్తుతం మన దేశం రెండు వందలకు పైగా దేశాలకు ఆహార సరఫరా చేస్తుంది అని చెప్పడానికి గర్విస్తున్నాను అని డాక్టర్ డి.డి స్మిత్ తెలిపారు. తదుపరి డాక్టర్ పి. ప్రసూన రాణి మాట్లాడుతూ ఆహార రంగంలో ఉండే సమస్యలు, సవాళ్లు గురించి వివరించారు. వాటిని ఎదుర్కొనేం దుకు భవిష్యత్తు ఫుడ్ టెక్నాలజిస్టులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేసారు. మన దేశం అన్నపూర్ణ అయినప్పటికీ రోజు ఆకలితో అలమటించేవారు ఉండటం బాధాకరమన్నారు. ఏ మనిషి ఆకలి కడుపుతో తన రోజును ముగించకూడదు అని దాని కోసం మనం అందరం ప్రయాస చేయాలి అంటూ డాక్టర్ జాగర్లమూడి లక్ష్మీ పేర్కొన్నారు. మన వద్ద ఎన్నో రకాల ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు ఉన్నప్పటికీ మనం ఫాస్ట్ ఫుడ్ కల్చర్ కి అలవాటైపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బయట ఆహారం కన్నా ఇంటి ఆహారం మిన్న అని యువత గమనించాలి అని పి.ఎన్.వి కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కళాశాల ఓ ఎస్ ఏ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. ఈ .గౌతమి నిర్వహించిన ఈ కార్యక్రమంలో బోధనా బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీ ఊరేగింపుతో ఘనంగా ముగిసిన కనకదుర్గమ్మ తల్లి దసరా మహోత్సవాలు

## ఆలయ ధర్మకర్త గరికిపాటి కూనారావు



**బంటుమిల్లి,అక్టోబరు, 16( ఆంధ్రపత్రిక):** ఇంతకు ముందెన్నడూ లేని విధంగా బంటుమిల్లి శ్రీ కనక దుర్గమ్మ దసరా మహోత్సవాలు విజయవంతం కావడం పట్ల ఆలయ ధర్మకర్త గరికిపాటి కూనారావు, అమ్మవారి సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, శ్రీమతి జానకీ లక్ష్మి దంపతులు హర్షం వ్యక్తం చేశారు. భక్తుల నుండి అమ్మవారి పట్ల మంచి స్పందన కనిపించిందన్నారు. ఉత్సవాలకు పలువురు తమ సహకారం అందించారని, హైదరాబాదు నగరంలోని పలువురు ప్రముఖులు పామర్తి చంద్ర శేఖర్ ఆజాద్ శ్రీమతి సౌజన్య దంపతులు, వేములకొండ వెంకట నాగార్జున, శ్రీమతి సుగుమ దంపతులు, మదన నవీన్ రెడ్డి శ్రీమతి లక్ష్మీ ప్రవలిక దంపతులు, గండేపల్లి రాజేందర్, శ్రీమతి గాయత్రీ దంపతులు, ఎం.నరసింహులు, శ్రీమతి సరిత దంపతులు, అడవి సావిత్రమ్మ , ఆమె కుమారుడు పవన్ కుమార్, నీల రాజేశ్వర రావు, శ్రీమతి ప్రమీల దంపతులు బంటుమిల్లి అలంకారములకు విరాళం అందచేశారు. అదేవిధంగా తిరుపతి వాస్తవ్యులు శ్రీధరమల్లె వెంకట నారాయణ రావు, శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు, డాక్టర్. శ్రీధరమల్లె శ్రీనాథ్, శ్రీమతి సీతామహాలక్ష్మి దంపతులు, డాక్టర్. శ్రీధరమల్లె ధనంజయ, శ్రీమతి ఫణి దంపతులు, ఒంగోలు వాస్తవ్యులు ఉప్పలపాటి హనుమంతరావు, శ్రీమతి విజయ లక్ష్మి దంపతులు అమ్మవారి దశరా ఉత్సవాలకు తమ సహకారం అందించారని వివరించారు. అర్చకులకు, సేవకులకు సత్కారం ఇలా వుండగా అమ్మవారి సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, శ్రీమతి జానకీ లక్ష్మి దంపతులు అర్చకులు, సేవకులను, పనివారాలను ఘనంగా సత్కరించినట్లు ఆలయ ధర్మకర్త గరికిపాటి కూనారావు తెలిపారు. మహిళలు కోలాటం, చిన్నారుల మోనో యాక్షన్స్ పలువురిదృష్టిని ఆకర్షించింది. అనంతరం సోమవారం అమ్మవారికి ఊరేగింపు జరిగింది. దశరా ఉత్సవాలు ఘనంగా ముగియడం పట్ల ఆలయ ధర్మకర్త శ్రీ గరికిపాటి కూనారావు, అమ్మవారి సేవకులు ఎస్. ఎస్. ఆర్ ఆంజనేయులు, శ్రీమతి జానకీ లక్ష్మి దంపతులు భక్తులకు ధన్యవాదములు అందచేశారు.

# టొయోటా నుంచి అర్బన్ క్రూయిజర్ టైజర్ లిమిటెడ్ ఎడిషన్




**విజయవాడ,అక్టోబరు 16(ఆంధ్రపత్రిక):** పండుగ ఉత్సాహానికి మరింత సంతోషం జోడిస్తూ, టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) తమ అత్యంత ప్రజాదరణ పొందిన మోడల్ అర్బన్ క్రూయిజర్ టైజర్ యొక్క లిమిటెడ్ ఎడిషన్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక ఎడిషన్, స్టైల్, ప్రీమియంనెస్‌ని మెరుగుపరచడంపై దృష్టి సారించి రూపొందించబడింది. కస్టమర్‌లకు మరింత ఆనందం ఇస్తూ ఈ పరిమిత ఎడిషన్ రూ. 20,160 విలువ కలిగిన టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఏ) ప్యాకేజీతో వస్తుంది.

# లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన కమీషనర్



**బాపట్ల ,అక్టోబరు 16( ఆంధ్రపత్రిక):** బాపట్ల పురపాలక సంఘం పరిధిలోని లోతట్టు ప్రాంతాలలో మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథరెడ్డి పర్యటించారు తూఫాన్ నేపథ్యంలో బుధ వారం అధికారులు,సిబ్బందితో కలసి వెన్నెలకంటి నగర్, శారదాపూరి కాలనీ , రాజీవ్ గాంధీ కాలనీ నందు నిలిచిన వర్షపు నీటి తరలింపు ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు. నీరు తరలింపు వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున యాంటి లార్వాల్ పిచికారి చేయాలన్నారు. అనంతరం 8 వ వార్డు మల్లిఖార్జున బృందావనం స్మశాన వాటికను పరిశీలించారు. పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు, కర్మ కాండలకు వచ్చే ప్రజలకు స్నానాలకు నీటి వసతి లేనందున అవసరమైన ఏర్పాట్లు చేయాలనీ ఇంజనీరింగ్ విభాగం వారికి సూచించారు.అనంతరం పలు వార్డులలో పర్యటించి పారిశుద్యం గురించి సిబ్బందికి పలు సూచలను చేసారు. గృహ యజమానుల వద్ద నుండి తడి,పొడి హానికర వ్యర్థాలను విధిగా ప్రతి రోజు తప్పక వేరు చేసి మాత్రమే సేకరించాలని అన్నారు.బ్లాక్ స్పాట్స్ ని నిత్యం పరిశీలించి క్లియర్ చేయాలని ఆదేశించారు. అనంతరం పలు వార్డులలో పర్యటించారు. ఎక్కడ కూడా పారిశుద్యం విషయంలో అలసత్వం వహించకూడదని సిబ్బందికి సూచించారు. డ్రైనేజీలలో నీరు నిలువ లేకుండా పూడికతీత పనులు నిత్యం చేయాలనీ అన్నారు.తడి, పొడి చెత్త,హానికర వ్యర్థాలను వేరు చేసిన తర్వాతే గృహ యజమానుల వద్ద నుండి సేకరించాలన్నారు.వర్షాల నేపథ్యంలో గృహాల వద్ద వుండే గుంతలు, కొబ్బరి బొండాలు, తొట్టెలు లోపల నిలిచిన నీటిని తొలగించాలన్నారు.ఈ పర్యటనలో అసిస్టెంట్ ఇంజనీర్ సానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆ భూమి మాదే..

## ఎస్ఆర్ఆర్ కాలేజీకి సంబంధం లేదు



**విజయవాడ,అక్టోబరు 16(ఆంధ్రపత్రిక):** ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాలకు చెందిన ఆరు ఎకరాల స్థలం ఆక్రమణకు గురవ్వడం అవాస్తవమని, కబ్జా అయినట్లుగా ప్రచారం చేస్తున స్థలం తమదేనని పెదర్ల వెంకట శివమ్మ స్పష్టం చేశారు. ఆక్రమణలో ఉన్న ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల స్థలాన్ని తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, బీఆర్టీఎస్ రోడ్డు వద్ద గులాబీతోటలో ఉన్న స్థలంలో ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. ఈ వివాదం పై స్థల యజమానురాలు పెదర్ల వెంకట శివమ్మ స్పందించారు. అసలు అక్కడ వున్న భూమి 3 ఎకరాల 15 సెంట్ల మాత్రమేనని, ఆ భూమిపై సర్వ హక్కులు తమవేనని తెలిపారు. స్థలానికి సంబంధించి ఎటువంటి కోర్టు స్టేలు లేవని వివరించారు. తమ స్థలాన్ని కబ్జా చేయాలని కొంత మంది కుట్రలు పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో పెద్దర్ల శివరామ ప్రసాద్, మైనేని దుర్గా రాణి, చదలవాడ విజయలక్ష్మి, మహాలక్ష్మి కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు కొండలరావు, కార్యదర్శి రాజారామ్ పాల్గొన్నారు.

# గ్రామీణ అంతర్గత రోడ్ల నిర్మాణమే కూటమి ప్రభుత్వ ధ్యేయం





**కలిదిండి, అక్టోబర్ 16 ( ఆంధ్రపత్రిక ):** గ్రామీణ అంతర్గత రోడ్ల నిర్మాణమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో "పల్లె పండగ పంచాయతీ "వారోత్సవాలలో భాగంగా 15.44 లక్షల మహాత్మా గాంధీ జాతియ ఉపాధి హామీ నిధుల నుండి మంజూరైన మూడు సిసి రోడ్లను అధికారులు నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.

అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారద్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్లతో గ్రామీణ ప్రాంతాలలో రోడ్లను నిర్మాణం చేపట్టబోతున్నారని తెలిపారు దీనివల్ల గ్రామీణ ప్రాంతాల రోడ్లకు మహర్దశ పట్టన్నున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నాగిడి వీరబ్రహ్మం అంద్రాజు దుర్గారావు తిరుమా ని పాండురంగారావు ఒడుగు గణపతి నల్లమోతి వెంకటేశ్వరరావు తిరుమాని గోపాల కృష్ణ తిరుమల శెట్టి వెంకటేశ్వరరావు కోకా తాతయ్య దున్న సత్యనారాయణ రాజనాల రవి, పంచాయతీరాజ్ ఏఈ బి శ్రీనివాసరావు,ఉపాధి హామీ ఏపీవో అండ్ ఈసీ ఎం ఆనంద్ మరియు పంచాయతీ కార్యదర్శి శేఖర్ విఆర్వో దేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో జోరుగా పల్లె పండుగ

## కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ





**అరిశేపల్లి (బందరు మండలం),అక్టోబరు, 16( ఆంధ్రపత్రిక):** గ్రామ గ్రామాన గోడమే వెల్లి విరిసిన ఉత్సాహంతో పల్లె పండుగ అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. బందరు మండలం బొర్రుపోతుపాలెం, అరెసేపల్లి , సుల్తాన్ నగరం , కరగ్రహారం, చిన్న కరగ్రహరం గ్రామ పంచాయితీల నందు కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు (మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ) గోపు సత్యనారాయణ , మండల పార్టీ అద్యక్ష్యుడు కుంచె దుర్గా ప్రసాద్ , క్లస్టర్ ఇంచార్జి కాగిత వెంకటేశ్వరరావు ,క్లస్టర్ ఇన్చార్జి తలారి సోమ శేఖర్ రావు ల అధ్యక్షతన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 3 వ రోజు రోడ్డు నిర్మాణాలకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్లె పండుగ వల్ల గ్రామ ప్రాంతాల్లో రోడ్లు డ్రైన్ల తీరుతెన్నులు మారి ఇకనుండి గ్రామీణ ప్రాంతాలు అందంగా ఆకర్షణీయంగా, సుందరంగా తయారవుతాయనిఅన్నారు.ఈ కార్యక్రమం గత 14 వ తేదీ ప్రారంభమైందని 20 వ తేదీ ముగుస్తుందని, వారం రోజుల పాటు నిర్విరామంగా నిర్వహిస్తామన్నారు. గ్రామస్తులు సమైక్యంగా ప్రతిరోజు పల్లె పండుగ జరుపుకుంటారన్నారు.4,500 కోట్ల నిధులతో 30 వేలకు పైగా పనులు చేపట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమైందని ఇందులో సీసీ రోడ్స్ ,బి. టి..రోడ్స్ , ప్రభుత్వ భవనాలకు ప్రహరీ గోడ , సీసీ డ్రైనేజీలు, గోకులాలు మొదలగు పనులకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు . ఈ సందర్భంగా గత ప్రభుత్వం రోడ్ల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం, అలసత్వం చూపించిందని కూటమి ప్రభుత్వం ప్రక్షాళనకు తెర తీసి అధికారం లోకి వచ్చిన కొన్ని రోజుల వ్యవధి లోనే అన్ని గ్రామ పంచాయితీలలో ఒకే రోజు గ్రామ సభలు పెట్టి ప్రజలకు అవసరమైన పనులను గుర్తించిందన్నారు. ప్రజలకు అధికారం ఇచ్చి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిందని, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమమునకు రామస్వామి, సునీల్ ,అమ్మిరెడ్డి శివయ్య, పులి బసవయ్య, చండిక పాండురంగారావు, వనరాజు , వేముల శివాజీ, దాసు, బత్తిన నాగరాజు, నాగుల మీరా ,పంచకర్ల శివాజీ పాల్గొన్నారు.

# చీమలపాడుప ఏ ఎం టీ కే దర్బార్ షరీఫ్‌లో ఘనంగా ఉరుసు మహోత్సవాలు ప్రారంభం



**ఎ. కొండూరు,అక్టోబరు 16(ఆంధ్రపత్రిక):** ఎ. కొండూరు మండలం లోని చీమలపాడు ఏ ఏ ఎం టి కే దర్బార్ షరీఫ్ పీఠాధిపతి సజ్జాదా నషీన్ పీర్జాదా ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షా తాజ్ ఖాదరీ బాబా వారి ఆధ్వర్యంలో బుధవారం నుండి ఉరుసు మహోత్సవాలు ఘనం గా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పీఠాధిపతి ముహ మ్మ ద్ ఖాజా మొహియుద్దీన్ మాట్లాడుతూ హిందూ ముస్లింల ఐక్య తకు ఏఏ ఎం టి కె దర్బార్ వేదికగా నిలుస్తుందన్నారు. బాబా వారి తృతీ య ఉర్సు సందర్భంగా మహా వేడుక, అనుదినం అనుక్షణం అవిరామంగా బాబా వారి పేర అన్న మహాసమారాధన కుల మతాలక తీతం గా వేలాది మందికి మహా యజ్ఞంలానిర్వహిస్తున్నట్లు తెలియ జేశారు. ఈ ఉర్సు మహోత్సవాల్లో భారతదేశ నలుమూలల నుండి వేలాదిగా అతావుల్లా షరీఫ్.షా తాజ్ ఖాదరీ బాబా వారి భక్తులు పాల్గొంటారని తెలిపారు. శాంతి, మతసామరస్యం, లౌకికవాదం, ప్రేమతత్వం, స్నేహ సౌభాతృత్వం తో దేశ సమైక్యత సమగ్రతకు లౌకికవాదం పునా దులపై సూఫీయిజం మహోన్నత ఆదర్శమని పీఠాధిపతి సజ్జా దా నషీన్ పీర్జా దా ముహమ్మద్.ఖాజా మొహియుద్దీన్ తెలిపారు. ఈ ఉర్సు మహోత్సవంలో అందరూ ఆహ్వానితులేనని ఆయన పేర్కొన్నారు .

# ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలను తక్షణం పరిష్కరించాలి



**నూజివీడు, అక్టోబర్ 16(ఆంధ్రపత్రిక ):** నూజివీడు ఎల్ఐసి కార్యాలయం వద్ద లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ ఐ ఏ ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. పాలసీలపై జిఎస్టి రద్దు చేయాలి, బోనస్ లను వెంటనే పెంచాలి, ఏజెంట్ కమిషన్ అన్ని పాలసీలపై పెంచాలి, పాలసీలపై జిఎస్టిని రద్దు చేయాలి వంటి నినాదాలు చేశారు.

ఏజెంట్స్ డిమాండ్స్ ని మేనేజర్ కు వినతిపత్రంగా అందించారు. తమ డిమాండ్స్ నెరవేరకపోతే ఆందోళన దేశవ్యాప్తంగా ఉధృతం చేస్తామని ఏజెంట్స్ హెచ్చరించారు.

## రైతులకు దీపావళి కానుక

(మొదటిపేజీ తరువాయి)

డీఏ పెంపు కానుకగా ఇస్తూనే మరోవైపు రైతులకు కూడా ప్రభుత్వం భారీ దీపా వళి కానుకగా ఇచ్చింది. వాస్తవానికి రబీ సీజన్‌లో పంటల కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)ని కేంద్రం పెంచింది. ఇందులో గోధుమ పంటకు క్వింటాల్‌కు రూ.150, ఆవాల పంటపై క్వింటాల్‌కు రూ.300 చొప్పున పెంచారు. రైతులకు దీపావళి కానుకగా రావి పంటల ఎంఎస్‌పిని కూడా పెంచాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. నివేదిక ప్రకారం.. మార్కెటింగ్ సీజన్ 2025-26 కోసం ప్రభుత్వం రబీ పంటలకు కొత్త కనీస మద్దతు ధరని నిర్ణయించింది. ఇందులోభాగంగా గోధుమల ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ. 150 పెంచి రూ.2,425కి చేరుకుంది. ఇది ఇప్పటివరకు క్వింటాల్‌కు రూ.2,275గా ఉంది. ఆవాలపై ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ.300 పెంచి క్వింటాల్‌కు రూ.5,650 నుంచి రూ.5,950కి పెరిగింది. అదేవిధంగా, కందుల ఎంఎస్‌పిని క్వింటాల్‌కు రూ.210 పెంచాలని నిర్ణయించారు. దాని కొత్త ఎంఎస్‌పి క్విం టాల్‌కు రూ.5,650గా మారింది. ఇది గతంలో క్వింటాల్‌కు రూ.5440గా ఉంది. ఇది కాకుండా కందులుపై ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.275 పెంచి క్వింటాల్‌కు రూ.6,425 నుంచి రూ.6,700కి పెంచారు. కుసుమ ధర రూ.5,800 నుంచి రూ.140 పెరిగి రూ.5,940కి చేరింది.రైతులకు వారి పంటలకు ప్రభుత్వం హామీ ఇచ్చే కనీస మద్దతు ధర ఎమ్ఎస్పీ అంటారు. ప్రభుత్వం రైతుల నుంచి పంటలను కొనుగోలు చేసే ధర ఇది. పంటల ధరల్లో హెచ్చుతగ్గుల వల్ల నష్టాల నుంచి రైతులను రక్షించడమే దీని లక్ష్యం. ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ .. రైతుల సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉందన్నారు. పంజాబ్-హర్యానా సరిహద్దులో ఉన్న రైతుల గురించి కూడా ప్రస్తావించారు. రైతుల సంక్షేమానికి పూర్తి కట్టుబడి ఉన్నామని, రైతులకు మేలు చేసే అనేక నిర్ణయాలు తీసుకున్నామన్నారు.

## టిడిపి కార్యాలయంపై దాడి కేసు..

(మొదటిపేజీ తరువాయి)

రోజులు వైసీపీలోని మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను విచారిస్తూ వచ్చిన పోలీ సులు ఇప్పుడు కీలక వ్యక్తులకు నోటీసులు ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కీలక వ్యక్తిగా ఉన్న సజ్జల రామకృష్ణా రెడ్డికి మంగళగిరి రూరల్ పోలీసులు నోటీసులు జారీ చేశా రు. గురువారం నాడు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల లోపు విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. ఇప్పటికే టీడీపీ ఆఫీస్‌పై వైసీపీ నేతల దాడి కేసును సీఐడికి ప్రభుత్వం అప్పగించింది. అయితే ఇంత వరకు సీఐడీ ఈ కేసును టేకప్ చేయలేదు. సీఐడీ కేసు విచారణ బాధ్యత తీసుకునేంత వరకు విచారణ చేస్తూనే ఉంటా మంటున్నారు మంగళగిరి పోలీసులు. అందుకే సజ్జల రామకృష్ణారెడ్డికి మంగళగిరి పోలీసులు నోటీసులు అందజేశారు. ఈ కేసు దర్యాప్తును సీఐడీ ఎప్పుడు తీసుకుంటుందో అనేదానిపై క్లారిటీ లేదు. 2021 అక్టోబర్ 19న గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ సెంట్రల్ ఆఫీస్‌పై వైసీపీ శ్రేణులు దాడి చేశాయి. వీడియో ఫుటేజ్ ఆధారంగా టీడీపీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దాడి సమయంలో వైసీపీ అధికారంలో ఉండటంతో కేసులో ఎలాంటి పురోగతి లేకుండా పోయింది. ఒకరిద్దర్ని అరెస్టు చేసి స్టేషన్ బెయిల్ ఇచ్చి వదిలేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కేసు దర్యాప్తును పోలీసులు వేగవంతం చేశారు. ఓవైపు పోలీసు దర్యాప్తు జరుగు తుండగానే ఈ కేసు విచారణను ప్రభుత్వం సీఐడీకి అప్పగించింది. ఇంతలో మంగళగిరి పోలీసులు సజ్జల రామకృష్ణారెడ్డికి నోటీసులు ఇవ్వడం సంచలనంగా మారుతోంది. ఇదే కేసులో వైసీపీ నేతలు దేవినేని అవినాష్, లేళ్ల అప్పిరెడ్డి సహ పలువురు వైసీపీ నేతలు పలు మార్లు విచారణకు హాజరయ్యారు. ఇంతలో చైతన్య అనే వైసీపీ లీడర్ ఇదే కేసులో లొంగిపోయారు. కొందరిని పోలీసులు అరెస్టు కూడా చేశారు. వారిలో కొందరికి బెయిల్ కూడా వచ్చింది. కేసు దర్యాప్తు వేగం చూసిన వైసీపీ నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, అవినాష్, లేళ్ల అప్పిరెడ్డి లాంటి వారంతా వివిధ కోర్టుల్లో స్టేలు తెచ్చుకున్నారు. విచారణ వరకు కోర్టులు అనుమతి ఇచ్చింది. అరెస్టులు లాంటివి చేయొద్దని స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు సజ్జల మినహా మిగతా వారంతా విచారణకు వస్తున్నారు.

## తీరం వైపు దూసుకొస్తున్న వాయుగుండం

(మొదటిపేజీ తరువాయి)

మీటర్లు.. నెల్లూరుకు 370 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉందని వాతావ రణ శాఖ తెలిపింది. పశ్చిమ వాయవ్య దిశగా 15 కిలోమీటర్ల వేగంతో కదులుతోందని ప్రకటించింది. దీని ప్రభావంతో దక్షిణకోస్తా, రాయలసీమలోని కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్ఆర్ జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. పెన్నా పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. సహాయక చర్యల కోసం జిల్లాల్లో 5 ఎస్డీఆఆర్ఎఫ్, 2 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను అధికారులు సిద్ధంగా ఉంచారు. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

## సొంత రాష్ట్రాల్లోనే రిపోర్ట్ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆ నలు గురు ఐఏఎస్ అధికారులకు హైకోర్టు ఊహించని సూచనలు అందజేసింది. వెంటనే కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయా లని ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో పనిచేస్తున్న ఏపీ క్యాడర్ ఐఏఎస్‌లు క్యాట్ ఆదేశాలపై హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆమ్రపాలి, వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్, వాణీప్రసాద్‌ల లంచ్‌మోషన్ పిటిషన్‌ను అనుమ తించిన కోర్టు మధ్యాహ్నం 2.30 గంటలకు విచారణ ప్రారంభించింది. దాదాపు 2 గంటల విచారణ తర్వాత తీర్పును రిజర్వ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అంతేకాకుండా సదరు అధికారులు తమకు కేంద్రం (డిఓపీటీ) డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ ఆదేశాల ప్రకారం ఆయా రాష్ట్ర ప్రభుత్వానికి వెంటనే రిపోర్ట్ చేయాలని సూచనలు ఇచ్చింది. మీ అభ్యర్థనపై కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ అనుకూలమైన తీర్పు ఇవ్వకపోతే కోర్టుకు రావటం సరికాదని తెలిపింది. ఒకవేళ మీ పిటీషన్ డిస్మిస్ చేస్తే మళ్లీ కోర్టుకే వస్తారని, పని చేసేందుకు ఎక్కడ అవకాశం కల్పిస్తే అక్కడకు వెళ్లి పని చేయాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. వీటిపై విచారణ తర్వాత చేస్తామని తెగేసి చెప్పేసింది. ఫలితంగా తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో అఖిల భారత సర్వీస్ అధికారుల కేటాయింపులపై డీఓపీటీ ఆదేశాలకు అనుగుణంగా అలాటెడ్ రాష్ట్రాల్లో రిపోర్టు చేయాల్సిన తప్పని పరిస్థితి నెలకొంది.రొనాల్డ్‌రోస్, శివశంకర్, హరికిరణ్, ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్ డీఓపీటీ ఉత్తర్వులపై తెలంగాణ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.తాము ఉన్న క్యాడర్ లోనే పనిచేస్తామని, బదిలీలు లేకుండా కొనసాగించాలని కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. విచారించిన క్యాట్, డీఓపీటీ ఉత్తర్వులను నిలిపే సేందుకు నిరాకరించింది. దీంతో బుధవారం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసి అత్యవసరంగా విచారించాలని కోరారు. ఫలితంగా తీర్పును రిజర్వు చేస్తూ న్యాయస్థానం ప్రత్యేక సూచనలు ఇచ్చింది. మరోవైపు కేటాయించిన రాష్ట్రాల్లో చేరేందుకు డీఓపీటీ గడువు నేటితో తీరనుంది.జస్టిస్ అభినంద్ కుమర్ శావిలి బెంచ్ పిటీషన్లను విచారించింది. కేంద్రం తరపున న్యాయవాది వాదిస్తూ ఏ అధికారి ఎక్కడ పని చేయాలో చెప్పే అధికారం కోర్టుకు లేదన్నారు. సివిల్ సర్వీస్ అధికా రులు పూర్తిగా కేంద్రం అధీనంలో పనిచేస్తారని, ఈ మేరకు కేంద్రంలోని సీనియర్ అధికారులే వీరి పోస్టింగ్లులపై నిర్ణయాలు తీసుకుంటామన్నారు. విచారణ సమయంలో హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అధికారులు ప్రజా సేవ కోసమే ఉన్నారని, ఎక్కడ పోస్టింగ్ ఇస్తే అక్కడే పనిచేయాలని సూచించింది.

## ఉచిత ఇసుక విధానంపై ఫిర్యాదులు..

(మొదటిపేజీ తరువాయి)

పాటు ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో మంత్రమండలి సమావేశంలో చంద్రబాబు ఇసుక విషయంలో సీరియస్ అయినట్లు తెలుస్తోంది. సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఇసుకను అందుబాటులో ఉంచడంతో పాటు ఇంటి నిర్మాణంలో ఇసుక కొనుగోలు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెడితే కొందరు దళారులు సామాన్య ప్రజలకు ఇసుకను భారంగా మార్చడంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఉచిత ఇసుక విధానంలో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోనని, వెంటనే మార్పు రావాలని చంద్రబాబు ఆదేశించారు. ఉచిత ఇసుక విధానంలో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోనని, వెంటనే మార్పు రావాలని చంద్రబాబు ఆదేశించారు. పది రోజుల్లో మార్పు కనిపిం చాలని, నిజమైన లబ్దిదారుడికి ఉచిత ఇసుక పథకంతో ప్రయోజనం కలగాలని సీఎం పేర్కొన్నారు. ఇసుక రాష్ట్రంలో విరివిగా దొరకాలని, అన్ని అడ్డంకులు తొలగించి సామాన్య ప్రజలకు ఉచిత ఇసుక అందించి తీరాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

## పాక్‌కు జయశంకర్ చురకలు

(మొదటిపేజీ తరువాయి)

విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్.. షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి చురకలు వేశారు. సీమాంతర ఉగ్రవాదం గురించి ప్రస్తావించి విమర్శలు చేశారు. రెండు దేశాల మధ్య సంబంధాలు ఎందుకు దెబ్బతిన్నాయో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. నమ్మకం, సహకారం, స్నేహం లోపిస్తే పొరుగువారు దూరమవుతారని వ్యాఖ్యానించారు. సరిహద్దుల్లో తీవ్రవాదం, ఉగ్రవాదం, వేర్పాటు వాద కార్యకలాపాలు ఉంటే.. ఆ రెండు దేశాల మధ్య వాణిజ్యం, అనుసంధానం, ప్రజల మధ్య సంబంధాలకు అవకాశం ఉండదని మంత్రి వ్యాఖ్యానించారు. ఎక్కడా కూడా పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. ఈ సమావేశం అనంతరం మంత్రి ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు పెట్టారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఎస్‌సీఓ సదస్సులో మన దేశం ప్రకటనను వినిపించాను. కల్లోల ప్రపంచంలో మనం ఎదుర్కొంటున్న సవాళ్లకు తగినవిధంగా ఎస్‌సీఓ స్పందించాలని అంటూ పలు అంశాలను ప్రస్తావించారు. 2019లో పుల్వామాలో సీఆర్పీఎఫ్ జవాన్ల కాన్వాయ్‌పై ఉగ్రదాడి జరిగింది. నాడు ఆ ఘటనలో 40 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోగా.. ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనికి ప్రతీకారంగా భారత వాయుసేన ఫిబ్రవరి 26న వైమానిక దాడులు చేపట్టింది. పాక్ భూభాగంలోని బాలాకోట్‌లోని జైషే మహ్మద్ ఉగ్ర స్థావరాలపై తెల్లవారుజామున బాంబుల వర్షం కురిపించింది. ఉగ్రవాదాన్ని తాము ఎన్నటికీ సహించబోమని ఈ ఘటనతో భారత్.. పాక్ సహా ప్రపంచదేశాలకు గట్టి సందేశమిచ్చింది. ఇక అప్పటినుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇదిలాఉంటే.. ఎస్‌సీవో సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన సభ్యదేశాల ప్రతినిధులకు పాక్ ప్రధాని మంగళవారం రాత్రి తన నివాసంలో విందు ఇచ్చారు.

# ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం..

(మొదటిపేజీ తరువాయి)



కాలుష్యానికి ముఖ్యకారణం హర్యాణా, పంజాబ్ రాష్ట్రాల ప్రభుత్వమే నిర్లక్ష్యమని మండిపడింది. ఇంత తీవ్ర సమస్య ఉంటే ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా?.. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతారా? అని దేశ అత్యున్నత ఢిల్లీ పొరుగు రాష్ట్రాల తీరును ఎండగట్టింది. పంజాబ్ లోని రైతులు పంట ఎండు గడ్డి (మొద్దు)ని కాల్చడం వల్ల తీవ్ర వాయు కాలుష్యం ఏర్పడుతోందని గత కొన్ని సంవత్సరాలుగా పర్యావరణ నిపుణులు చెబుతున్నా.. ప్రభుత్వాలు ఎందుకు చర్యలు తీసుకోవలేదో? అర్థం కావడం లేదని సుప్రీం కోర్టు త్రిసభ్యధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది.ముగ్గురు న్యాయమూర్తులు.. జస్టిస్ ఎహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఎ జి మసీహ్, జస్టిస్ అభయ్ ఎస్. ఓకా లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం హర్యాణా, పంజాబ్ రాష్ట్రాలలోని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్మెంట్ (సిఎక్యూఎం) అధికారులని ఢిల్లీ వాయు కాలుష్యానికి బాధ్యులుగా చేసింది. "హర్యాణా, పంజాబ్ రాష్ట్రాలలో పంట ఎండు గడ్డి కాల్చడంపై నిషేధం ఉన్నా రైతులు నియమాలను పాటించకపోతే వారిని ఎందుకు శిక్షించలేదు? హర్యాణాలో అయితే 2021 నుంచి ఇప్పటి వరకు కేవలం 200 మందిపై నామమాత్రంగా చర్యలు తీసుకున్నారు. అది కూడా ఏదో చిన్న ఫైన్ విధించి చేతులు దులుపుకున్నారు. అసలు అధికారులు పనిచేస్తున్నారా?. హర్యాణా, పంజాబ్ ప్రభుత్వాలు కోర్టు ఆదేశాలు పాటించవా?.. పాటించకపోతే తాము ఏమీ చేయలేమని చెప్పాలి? ఆ తరువాత మేము చర్యలు తీసుకుంటాం. ఈ విషయంలో చీఫ్ సెక్రటరీలపై ఎవరైనా రాజకీయ ఒత్తిడి చేస్తుంటే.. మాకు తెలియజేయాలి. వారికి కూడా కోర్టు సమన్లు జారీ చేస్తుంది. వాయు కాలష్యంపై ఎందుకు చర్యలు తీసుకోలేదో? పంజాబ్, హర్యాణా చీఫ్ సెక్రటరీలు సమాధానం చెప్పాలి. ఇద్దరూ వారం రోజుల తరువాత కోర్టులో స్వయంగా హాజరుకావాలి." అని సుప్రీం కోర్టు త్రిసభ్య ధర్మాసనం వాయు కాలుష్యంపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. కోర్టు విచారణ సమయంలో ప్రభుత్వం తరుపున వాదించే పంజాబ్ అడ్వకేట్ జెనెరల్ కు న్యాయమూర్తల కోపంతో చెమటలు పట్టాయి. 2013లో పంజాబ్ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షన చట్టం తీసుకువచ్చింది. కానీ దాని అమలు ఏమాత్రం లేదని సుప్రీం కోర్టు గమనించింది. విచారణ మధ్యలో పంజాబ్ ప్రభుత్వ న్యాయవాది తమకు ఎండు గట్టి కాల్చే లొకేషన్ తెలుసుకునేందకు ఆలస్యం జరగుతోందని చెప్పగా.. న్యాయమూర్తులు మరింత ఆగ్రహం చూపించారు. భారతదేశ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో శాటిలైట్లు పంజాబ్, హర్యాణా ప్రభుత్వాలకు పొగ వచ్చే లొకేషన్ గుర్తించి వెంటనే సమాచారం అందిస్తోందని.. ఈ విషయం రికార్డుల్లో ఉన్నా.. కోర్టును మధ్య పెట్టేందుకు చూస్తారా? అని అడ్వకేట్ జెనెరల్ కు చురకలు అంటిం చారు. ఢిల్లీలో దసరా తరువాత వాయు కాలుష్యం పెరిగిపోయింది. పైగా త్వరలో దీపావళి రానుంది. ఈ నేపథ్యంలో రాజధానిలో టపాసులు కాల్చడం, విక్రయించడం, తయారు చేయడంపై నిషేధం ఉంది. వాహన కాలుష్యంపై కూడా ప్రభుత్వం సీరియస్ గా ఉంది. వాయు కాలుష్యం కారణంగా దేశ రాజధానిలో ప్రతీ సంవత్సరం శ్వాస సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్న బాధితుల సంఖ్య పెరిగిపోతోంది.

## ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పాలసీలు

(మొదటిపేజీ తరువాయి)

సమావేశంలో కొత్త పాలసీకి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తద్వారా ఏపీలో భారీ సంఖ్యలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. క్లీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలకు ఆమోదం తెలపడంతో.. ఆ రంగాల్లో ఎక్కువగా కంపెనీలూ, స్టార్టప్‌లూ వచ్చే అవకాశాలు ఉన్నాయి. అలాగే.. 2030 నాటికి ఇంటింటికీ పారిశ్రామిక వేత్త అనే అంశంతో ప్రభుత్వం పారిశ్రామిక పాలసీని రూపొందించింది. అందువల్ల ప్రతీ ఇంట్లోనూ ఉండేవారు పారిశ్రామిక వేత్తగా ఎదిగితే, వారే నలుగురికీ ఉద్యోగాలు ఇచ్చే ఛాన్స్ ఉంటుంది. ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడంతోపాటూ.. మల్లవెల్లి పారిశ్రామిక పార్కులో 349 మందికి భూ కేటాయింపులకు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపింది.సీఎం చంద్రబాబు మొదటి నుంచి క్లీన్ ఎనర్జీ గురించి ఎక్కువగా మాట్లాడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు అమల్లో ఉన్న క్లీన్ ఎనర్జీ విధానాలను ఏపీలోనూ అమలు చెయ్యాలని చంద్రబాబు ప్లాన్ చేస్తున్నారు. అందువల్ల 2029 వరకూ ఇలాంటి స్టార్టప్‌లు పెరిగే ఛాన్స్ ఉంది. ఇంకా.. నిరుద్యోగులకు భృతి ఇచ్చే అవసరం లేకుండా.. డైరెక్టుగా ఉద్యోగాలే లభించేలా చెయ్యాలని ప్లాన్ చేస్తోంది ప్రభుత్వం. అందువల్ల ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో కల్పించేలా 2024-29 రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి పాలసీ 4.0 ఉంది. ఇకపై ఏపీలో ఉద్యోగాలు పెద్ద సంఖ్యలో వస్తాయి అనుకోవచ్చు. ఐతే.. స్కిల్ డెవలప్‌మెంట్ అనేది కీలక అంశంగా ఉంది. చాలా మంది డిగ్రీలు పొందుతున్నా, వారిలో కంపెనీలకు కావాల్సిన స్కిల్స్ ఉండట్లేదనే వాదన ఉంది. ఏపీ ప్రభుత్వం స్కిల్ సెన్సెస్ తేవాలనుకున్నా.. ఇంకా ఇది అమలు కాలేదు. ఐతే.. కొత్త పారిశ్రామిక పాలసీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం వల్ల.. త్వరలోనే.. స్కిల్ సెన్సెస్ కూడా చేపట్టే అవకాశాలు ఉన్నాయి.

## కశ్మీర్‌లో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

### - సిఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణం - కేబినేట్‌లోకి ఐదుగురు మంత్రులకు చోటు



**శ్రీనగర్,అక్టోబరు16 :** జమ్మూ కశ్మీర్ నూతన ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆయనతో ప్రమాణం చేయించారు. బుధవారం ఉదయం 11.30 గంటలకు శ్రీనగర్‌లోని షెరి కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఒమర్ ప్రమాణస్వీకారం చేశారు. ఐదుగురిని తన క్యాబినెట్‌లోకి తీసుకున్నారు. వీరిలో నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి నలుగురు, ఒక స్వతంత్ర అభ్యర్థి ఉన్నారు. ఎన్‌సీతో కూటమిగా ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ నూతన ప్రభుత్వంలో చేరడం లేదని, బయట నుంచి మద్దతిస్తామని తెలిపింది.శ్రీనగర్‌లోని షేర్-ఇ-కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు హాజరయ్యారు. వీరితో పాటు ఇండియా కూటమికి చెందిన ఇతర నేతలు వచ్చారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దు చేసి, కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన తర్వాత ఏర్పాటైన తొలి ప్రభుత్వం ఇది. ఈ ప్రభుత్వానికి కాంగ్రెస్ వెలుపలి నుంచి మద్దతు ప్రకటించింది. ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేసిన కొద్దిసేపటికే పోలీసులకు తొలి ఆదేశాలిచ్చారు. వీఐపీల పర్యటన సమయంలో రోడ్లపై ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, లాఠీలు చూపించడం, దురుసుగా ప్రవర్తించడం చేయరాదని ఆదేశించారు. సీఎంగా తన రాకపోకల కోసం గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. జమ్మూకశ్మీర్ డీజీపీతో ఫోనులో మాట్లాడాను. వీఐపీల రాకపోకల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలకరాదని చెప్పాను. లాఠీలు ఝుళిపించడం, దురుసుగా ప్రవర్తించడం చేయవద్దని ఆదేశాలిచ్చాను. మన ప్రవర్తన పీపీల్స్-ఫ్రెండ్లీగా ఉండాలని నా మంత్రివర్గ సహచరులకు కూడా సూచించాను. ప్రజాసేవ కోసమే పదవుల్లో ఉన్నాం, వారికి అసౌకర్యం కలిగించడానికి కాదని చెప్పాను అని ఒమర్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

(మొదటిపేజీ తరువాయి)

కేసులో తీహార్ జైల్లో ఉన్నప్పుడు తనకు ఇన్సులిన్ ఇచ్చేందుకు నిరాకరించారని.. సకాలంలో ఇంజెక్షన్ తీసుకోకపోతే చనిపోయే అవకాశం ఉందని తెలిపారు. ఈ మేరకు తీహార్ జైల్లో చంపేందుకు బీజేపీ కుట్ర చేసిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇక ఢిల్లీలో బీజేపీ అధికారంలోకి వస్తే.. ఉచిత విద్యుత్ పథకం ఎత్తేస్తారన్నారు. పదేళ్లుగా ఢిల్లీ అభివృద్ధి పనులను బీజేపీ నిలిపివేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు.ఇక తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, ఢిల్లీలో ప్రజల కోసం పనిచేస్తున్నందున తనను జైలుకు పంపారని తెలిపారు. తాను బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత పగిలిన రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీలు శుభ్రం చేయడం, నీటి సరఫరా నిరాంతరాయంగా ఆప్ ప్రభుత్వం కొనసాగిస్తుందని చెప్పారు. ఇక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడానికి గల కారణాలను వివరిస్తూ ఢిల్లీ ఓటర్లకు కేజ్రీవాల్ లేఖ రాశారు. ఈ లేఖను ఆప్ కార్యకర్తలు అక్టోబర్ 29 వరకు 70 నియోజకవర్గాల్లోని ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తారు. వచ్చే ఏడాది ప్రారంభంలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆప్ ప్రభుత్వం స్పీడ్ పెంచింది. మరోసారి అధికారం కోసం ప్రణాళికలు రచిచూస్తోంది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేసి తీహార్ జైల్లో పెట్టారు. ఆరు నెలల తర్వాత సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడంతో ఇంటికి వచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి పదవికి రాజీనా మా చేశారు. ఆయన స్థానంలో అతిషిని ముఖ్యమంత్రిని చేశారు.

## అందుబాటులోకి నూతన మద్య విధానం

(మొదటిపేజీ తరువాయి)

మందుబాబులకు నేటి నుంచి అందుబాటులోకి వచ్చాయి. దీంతో షాపుల యజమానులు వారానికి సరిపడా స్టాక్ ఏపీఎస్‌బీసీఎల్‌కు ఆర్డర్లు పెట్టారు. ప్రస్తుతం కొత్త లిక్కర్ షాపులు ఏపీ వ్యాప్తంగా పెట్టిన ఆర్డర్ల విలువ దాదాపు రూ.400 కోట్లుగా ఉన్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ఎక్కువ రేటుకు అన్ బ్రాండెడ్ లిక్కర్ తాగిన మందుబాబులు ప్రస్తుతం అన్ని బ్రాండ్ల మందు అందుబాటులోకి రావటంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే మరో పక్క చంద్రబాబు సర్కార్ సైతం కొత్త మద్యం పాలసీ ద్వారా ఆర్థిక సంవత్సరం రెండవ అర్ధ భాగంలో లిక్కర్ షాపుల లైసెన్సులు, అమ్మకాల రూపంలో రూ.20,000 కోట్లు ఆదాయంగా పొందనుందని విశ్లేషకులు అంచనా వేశారు. ఇదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం 3396 షాపుల వేలం కోసం దరఖాస్తుల రుసుము రూపంలో రూ.1,800 కోట్లను వసూలు చేసిందని వెల్లడైంది. గత ఏడాది లిక్కర్ అమ్మకాలతో రూ.30 వేల కోట్లు వచ్చాయి. ఇదే క్రమంలో ఏపీ సర్కార్ మద్యం అమ్మకాలపై 2 శాతం డ్రగ్ రీహ్యాబిలిటేషన్ సెస్ విధించాలని నిర్ణయించింది. ఇది మద్యం ప్రియులపై అదనపు భారంగా ఉండగా దీని ద్వారా మరో రూ.100 కోట్లు ప్రభుత్వానికి ఆదాయంగా రానుందని తెల్సుతోంది. ఇప్పటికే రౌండ్ ఆఫ్ చార్జీల రూల్స్ కొంత విమర్శలను అందుకుంటున్న సమయంలో సెస్ గురించి ఏపీ ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే షారులు ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు తెరచి ఉంచేందుకు వీలు కల్పించింది. ఇదే క్రమంలో డిజిటల్ చెల్లింపులను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావటంపై ఉండి ఎంఎల్ఏ రఘురామ కృష్ణ రాజు సైతం హర్షం వ్యక్తం చేశారు. రాయల్ ఛాలెంజర్స్ విస్కీ క్వార్టర్ రూ.230, విస్కీ క్వార్టర్ రూ.230, మెక్ డొవెల్స్ విస్కీ క్వార్టర్ రేటు రూ.180, ఆఫీసర్స్ ఛాయిస్ విస్కీ క్వార్టర్ రూ.150గా ఉన్నాయి. ఇదే క్రమంలో మ్యాన్షన్ హౌస్ క్వార్టర్ ధర రూ.240, ఓల్డ్ మాంక్ రమ్ క్వార్ట్ రూ.230, కింగ్ ఫిషర్ స్ట్రాంగ్ బీర్ రూ.200 ఇలా చెప్పుకుంటూపోతే కొత్త మద్యం అమ్మకాలకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రస్తుతం షాపులు దక్కించుకున్న వారికి వారం రోజుల కోసం తాత్కాలిక లైసెన్సులు జారీ చేయబడ్డాయి. దీని తర్వాత పూర్తి స్థాయి రెండేళ్ల కాలానికి సంబంధించిన కొత్త లైసెన్సులను వ్యాపారులు అందుకోనున్నారు. 5 ఏళ్ల తర్వాత మంచి లిక్కర్ అందుబాటులోకి వస్తున్నందున ఏపీలో మందుబాబుల్లో సంతోషంలో ఉన్నప్పటికీ సెజ్, రౌండాఫ్ వంచి చర్యలు భారాన్ని మోపుతున్నాయని చాలా మంది అంటున్నారు.

## సూపర్ సిక్స్ హామీలు అమలు చేయరా?

(మొదటిపేజీ తరువాయి)

విస్మరిస్తోందని, డైవర్షన్ పాలి టిక్స్‌కు పాల్పడుతుందని వైయస్ షర్మిల విమర్శిస్తున్నారు.తాజాగా మరో మారు మంత్రి నారా లోకేష్ ను ఉద్దేశించి షర్మిల కౌంటర్ వేశారు. సూపర్ సిక్స్ హామీల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీశారు వైఎస్ షర్మిల. మంత్రి నారా లోకేష్ ఒక ఇంట ర్వ్యూలో 22 లోక్‌సభ సీట్లకు గాను 21 సీట్లు గెలిచి ప్రధాని మోదీకి ఇచ్చిన హామీలు నెరవేర్చినందుకు గర్వంగా ఉందని చేసిన వ్యాఖ్యలకు వైయస్ షర్మిల కౌంటర్ ఇచ్చారు.ప్రధాని మోడీకి మీరు చేసిన వాగ్దా నాన్ని నెరవేర్చినందుకు మీరు చాలా గర్వపడుతున్నారు కానీ ఏపీ ప్రజలకు నెరవేర్చని హామీల గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు అంటూ ఎద్దేవా చేశారు. ఫ్రాంక్లీ స్పీకింగ్ అనే టీవీ షోలో మిమ్మల్ని చూడడం చాలా బాగుందని కానీ ఇప్పుడు ఏపీ ప్రజలు తమకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంపై మీ ఉద్దేశాలను ఫ్రాంక్‌గా చెప్పాలని కోరుకుంటున్నారని వైయస్ షర్మిల పేర్కొన్నారు.మీ సూపర్ సిక్స్ వాగ్దానాలు ఇప్పటికే నెరవేరలేదని నారా లోకేష్‌కు షర్మిల గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి నాలుగు నెలలు గడుస్తున్నా ఏపీ ముఖ్యమంత్రి ప్రతీ వారం ఢిల్లీకి పరుగులు తీస్తున్నా, మోదీ ఏపీకి ఇచ్చిన హామీలలో ఒకటి కూడా నెరవేర్చకపోవడం సిగ్గుచేటు అంటూ వైఎస్ షర్మిల మండపడ్డారు.విశాఖ స్టీల్ ప్లాంట్ పోలవరం ప్రాజెక్టులకు ఏ దిక్కు లేకుండా పోయిందని వైఎస్ షర్మిల పేర్కొన్నారు.ప్రియమైన నారా లోకేష్ అంటూనే ఏపీలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని వయసు షర్మిల లోకేష్ ను టార్గెట్ చేశారు. ఇక లోకేష్ ఫ్రాంక్లీ స్పీకింగ్ కార్యక్రమంలో పీఎం మోడీకి 22 లోక్సభ స్థానాలను ఇస్తామని ప్రామిస్ చేసి 21 ఇచ్చామని, ఒక సీటు ఇవ్వలేకపో యినందుకు ప్రధాని మోడీకి తాము క్షమాపణలు చెప్పామని వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే వైయస్ షర్మిల లోకేష్ ను టార్గెట్ చేశారు.

## ఇజ్రాయెల్ మరోసారి దాడులు

(మొదటిపేజీ తరువాయి)

మరణించినట్లుగా నబాతియే ప్రావిన్స్ గవర్నర్ హువైదా టర్క్ ప్రకటించారు. మేయర్‌తో సహా 15మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా అధికారిక వర్గాలు వెల్లడించాయి. దాడిలో కూలిన భవనాల శిథిలాల నుంచి 15 మృతదేహాలను వెలికి తీశామని.. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని లెబనాన్ సివిల్ డిఫెన్స్ పేర్కొంది. ఆదివారం దక్షిణ లెబనాన్‌లోని ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళాలపై ఇజ్రాయెల్ సైన్యం చేసిన దాడుల్లో 15 మంది ఐరాస సైనికులు గాయపడ్డారు. హిజ్బుల్లాకు పట్టున్న ప్రాంతాల నుంచి తక్షణమే ఐరాస దళాలు వైదొలగాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు డిమాండ్ చేశారు. దక్షిణ లెబనాన్‌పై భూతల దాడులు మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 250 మందికి పైగా హెజ్బుల్లా ఫైటర్లు మరణించినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది.

## అదుపుతప్పి గుంతలో పడ్డ కారు

### ఏడుగురు మృత్యువాత

**మెదక్,అక్టోబర్ 16 (ఆంధ్రపత్రిక):** జిల్లాలోని శివంపేటలో బుధవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏడుగురు వ్యక్తులు మృతి చెందారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఇద్దరు బాలికలు ఉన్నారు.ఉసిరికపల్లి వద్ద వేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పి రహదారిపైన ఉన్న గుంతలో పడి గాల్లోకి ఎగిరింది. దీంతో రోడ్డు పక్కనే ఉన్న చెట్టును కారు ఢీకొట్టి.. కాల్వలోకి పడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. డ్రైవర్ తీవ్ర గాయాల పాలయ్యారు. ఉసిరికపల్లి నుంచి వెల్దుర్తి వరకు రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతులను పాముబండ తండా, రత్నాపూర్, తాళ్లపల్లి వాసులుగా గుర్తించారు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## 3 రోజుల్లో 12 ఘటనలు..

(మొదటిపేజీ తరువాయి)

బెదిరింపులు వచ్చాయి. దీంతో బెంగళూరుకు బయలుదేరిన ఆకాశ విమానాన్ని తిరిగి ఢిల్లీలో అత్యవసర ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. మరోవైపు దాదాపు 200 మంది ప్రయాణికులతో వెళ్తున్న ముంబయి-ఢిల్లీ ఇండిగో విమానానికీ ఇదేవిధమైన బెది రింపులు రావడంతో ఆ విమానాన్ని అహ్మదాబాద్‌కు దారి మళ్లించారు.ఆకాశ ఎయిర్‌లైన్స్ 1335 విమానం 184 మంది ప్రయాణికులతో ఢిల్లీ నుంచి బెంగళూరుకు బయలుదేరింది. గాల్లోకి ఎగిరిన కొద్దిసేపటికే అత్యవసరంగా ల్యాండింగ్ చేయాలని పైలట్‌కు ఆదేశాలు వెళ్లాయి. దీంతో వెంటనే ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆకాశ ఎయిర్‌లైన్స్ సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. అటు ముంబయి-ఢిల్లీ విమానం కూడా ఆహ్మదాబాద్‌లో సురక్షితంగా దిగినట్లు సదరు విమానయాన సంస్థ వెల్లడించింది.గడిచిన మూడు రోజులుగా అనేక విమానాలకు బాంబు బెదిరింపులు వస్తోన్న ఘటనలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఇదే అంశంపై చర్చించేందుకు పార్లమెంటరీ కమిటీ బుధవారం భేటీ అయ్యింది. భారత్ నుంచి షికాగో, సింగపూర్ వంటి అంతర్జాతీయ విమాన సర్వీసులకూ బాంబు బెదిరింపులు రావడంపై అమెరికా స్పందించింది. ఇది తీవ్ర ఆందోళనకర విషయమని పేర్కొంది. ఇదే అంశంపై అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మ్యాథ్యూ మిల్లర్ మాట్లాడుతూ.. పౌర విమానాలకు ఈ తరహా బెదిరింపులు రావడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఇటువంటి ఘటనలను తమ భద్రతా విభాగాలు తీవ్రంగా పరిగణిస్తున్నాయని, వీటిపై అన్ని వేళలా సహకరించుకునేందుకు భారత్-అమెరికా దేశాలు కట్టుబడి ఉన్నాయన్నారు.




విజయవాడ గవర్నర్‌పేటలో సివిల్ కోర్ట్స్ ఎదుట మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రహరి గోడ కూలి పార్కింగ్‌లోని 5 కార్లు ధ్వంసమైన దృశ్యం



బుధవారం మేఘాలు కమ్ముకున్న
విజయవాడలోని బిఆర్‌టిఎస్ రోడ్డు

ఆంధ్రపత్రిక ఫొటోలు: సి. హెచ్.విజయభాస్కర్



రామాయణ, భారత, భాగవతాల తెలుగు ఆడియోలు

# ఆవిష్కరణ

డా. గజల్ శ్రీనివాస్ గానం చేసిన రామాయణ, భారత, భాగవతాల తెలుగు ఆడియోలను ఆవిష్కరించిన జ్యోతిర్ మఠ్ శంకరాచార్య అవి ముక్తేశ్వరానంద సరస్వతి



**తిరువనంతపురం, అక్టోబర్,16.(ఆంధ్రపత్రిక):** డా.గజల్ శ్రీనివాస్ స్వరపరచి, గానం చేసిన పోతన విరచిత భాగవతం లోని ముఖ్య 108 పద్యాలు, కవిత్రయం రచించిన ఆంధ్ర మహాభారతంలోని ముఖ్య 108 పద్యాలు, డా.ముకుంద శర్మ వ్రాసిన గేయ రామాయణాల ఆడియోలను ఉత్తరాఖండ్ జ్యోతిర్ మఠ్ శంకరాచార్య అవిముక్తేశ్వరానంద సరస్వతి స్వామీ తిరువనంతపురం (కేరళ) శ్రీ పద్మనాభ స్వామి వారి ఏకాంత దర్శన అనంతరం వేలాది మంది భక్తుల సమక్షంలో ఆవిష్కరించారు. మన సనాతన ధర్మంలో అతి ముఖ్యమైన రామాయణ, భారత, భాగవతాల తెలుగు ఆడియోలను ఒకే రోజు ఆవిష్కరించడం అతి గొప్ప ధార్మిక కార్యక్రమము అని, వీటిని స్వరపరచి సందర్భ ,తాత్పర్య సహితంగా అందరికీ అర్ధమయ్యేలా గానం చేసిన డా.గజల్ శ్రీనివాస్ అభినందనీయుడని శంకరాచార్య అన్నారు . ఆడియో తొలి ప్రతులను సి.ఎల్.రాజం దంపతులకు, మిజోరమ్ పూర్వ గవర్నర్ కుమ్మనం రాజశేఖర్‌లకు స్వామి వారు అందించారు.

# పదవీ బాధ్యతలు స్వీకరణ



**అమరావతి, అక్టోబర్, 16 (ఆంధ్రపత్రిక):** బాబు.ఏ ఐ ఏ యస్ 16-10-2024 మధ్యాహ్నం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమీషనర్‌గా కుంచనపల్లి వాణిజ్య పన్నుల శాఖ కేంద్ర కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# సాగర్‌కు పెరిగిన వరద

## నాలుగు గేట్లు ఎత్తివేత



**అమరావతి, అక్టోబరు 16 (ఆంధ్రపత్రిక):** ఎగువన కురుస్తున్న వర్షాలతో నాగార్జునసాగర్‌కు వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు ప్రాజెక్టు 4 క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి స్పిల్ వే ద్వారా 32,400 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ ఇన్ ఫ్లోలో, ఔట్ ఫ్లోలో 76,555 క్యూసెక్కులుగా ఉంది. ప్రస్తుత, పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులుగా నమోద్కైంది. సాగర్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా.. ప్రస్తుత నీటి నిల్వ కూడా 312.0450 టీఎంసీలుగా ఉంది.

# పురోగతిపై పరిశీలన



## పురోగతిపై బెంగళూరులో కేంద్ర ప్రాజెక్టుల గురించి చర్చ
## చర్చలు జరిపిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు మాగుంట

**ఒంగోలు, అక్టోబర్,16.(ఆంధ్రపత్రిక):** అధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు మరియు ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి బెంగళూరులో మిగతా కమిటీ సభ్యులతో నిర్వహించిన 3 సమావేశాలలో పాల్గొని ఆడిటర్ జనరల్ ఇచ్చిన రిపోర్టుపై 3 కేంద్ర ప్రాజెక్టుల నిర్వహణ మరియు పురోగతిపై పరిశీలన జరిపారు. మొదటి సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ - రెవిన్యూ శాఖ మరియు కర్నాటక - గోవా రీజిన్ ప్రతినిధులతో సమావేశమై ఆదాయ పన్ను శాఖలో "తనిఖీలు - పట్టుబడులు - చర్యల అంచనాపై" ఆడిటు పనితీరు గురించి, రెండవ సమావేశంలో అంతరిక్ష శాఖ, ఇస్రో, విక్రం సారాభాయ్ సంస్థల ప్రతినిధులతో సమావేశమై "జీసాట్ శాటిలైట్ సమర్థత వినియోగం మరియు స్పెషల్ గ్రేడ్ కార్బన్ ఫైబర్ అభివృద్ధి" విషయాల గురించి మరియు మూడవ సమావేశంలో కేంద్ర క్రొత్త మరియు పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ, కర్నాటక ప్రభుత్వ, ఇండియా సోలార్ ఎనర్జీ కార్పొరేషన్, బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రతినిధులతో సమావేశమై "ఇంధన రంగంలో మార్పుల కొరకు జరుగుచున్న విధాన చర్యల" గురించి చర్చలు జరిపారు. ఈ చర్చలలోని 3 అంశాలకు సంబంధించి ప్రతినిధులు కోరిన అన్ని సదుపాయాలు మరియు చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని వారికి కమిటీ సభ్యులు తెలియజేశారు.

## ఏపీలో పలు ఛానళ్లపై అనధికార

# నిషేధం విధింపు!



**అమరావతి,అక్టోబర్, 16 (ఆంధ్రపత్రిక):** మీడియా రంగం కలుషితం అయింది.ఇప్పుడు మీడియా రాజకీయ పార్టీలకు అనుగుణంగా మారిపోయింది.మీడియాలో ప్యాకేజీల పర్వం నడుస్తోంది.ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా..కొత్త పుంతలు తొక్కింది. అంతవరకు ఓకే కానీ.. వాటి నిర్వహణ కూడా కష్టతరంగా మారింది. ఈ క్రమంలో మీడియా ఏదో ఒక రాజకీయ పార్టీపై ఆధారపడక తప్పలేదు.ఏపీలో సైతం మీడియా విభజన జరిగిపోయింది. టిడిపికి అనుకూలంగా వ్యవహరించే మీడియాను ఎల్లో మీడియా గాను.. వైసీపీకి అనుకూలంగా వ్యవహరించేది నీలి మీడియా గాను.. అవసరాలకు తగ్గట్టు నడుచుకునేవి తటస్థ మీడియా గాను విభజనకు గురయ్యాయి. అయితే రాజకీయ పార్టీలు మాదిరిగా.. ప్రభుత్వానికి, పాలకుల ఆగ్రహానికి మీడియా బాధితురాలిగా మిగులుతుండడం ఆందోళన కలిగిస్తోంది. వైసీపీ అధికారంలోకి వస్తే ఫలానా మీడియాను.. టిడిపి అధికారంలోకి వస్తే ఫలానా మీడియాను నిషేధిస్తారు అన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వైసీపీ హయాంలో ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5, మహా టీవీ వంటి వాటిని నిషేధించారని అప్పట్లో ప్రచారం జరిగింది. అయితే అది అధికారికంగా నిషేధించకపోయినా.. కేబుల్ ఆపరేటర్ల ద్వారా వాటిని నియంత్రించే ప్రయత్నం చేశారన్నది వాస్తవం. అప్పట్లో బాధిత మీడియాతో పాటు టిడిపి సైతం దీనిపై ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పుడు అదే టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత.. వైసిపి అనుకూల మీడియాపై నిషేధం విధిస్తున్నారన్న టాక్ నడుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో సాక్షి, టీవీ9, ఎన్టీవీ పై అనధికార నిషేధం నడుస్తుందని.. కేబుల్ ఆపరేటర్ల ద్వారా నియంత్రించే ప్రయత్నం చేస్తున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. వైసిపి తాజాగా ఒక ట్వీట్ పెట్టింది. రాష్ట్రంలో మూడు మీడియా ఛానళ్లను నిషేధించారని ఆరోపిస్తోంది. తన అధికారిక ట్విట్టర్లో ఓ పోస్టు వైరల్ గా మారుతోంది.' సీఎం చంద్రబాబు నియంతలా వ్యవహరిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషించే మీడియాను అణచివేస్తున్నారు. అధికార దుర్వినియోగం, అవినీతిని ప్రశ్నిస్తున్నందుకు టీవీ ఛానల్ పై కక్ష కట్టారు. తెలుగు నాట అత్యంత ప్రజాదరణ పొందిన సాక్షి టీవీ, ఎన్ టీవీ, టీవీ9 న్యూస్ ఛానల్ లపై చంద్రబాబు కత్తి కట్టారు. రాష్ట్రంలో ఎక్కడ ఈ చానళ్ల ప్రసారం కాకూడదని ఆదేశాలు ఇచ్చారు. ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ కేబుల్ ఆపరేటర్లు ఆయా ఛానల్ ప్రసారాలను నిలిపివేశారు. రాష్ట్ర సచివాలయం వేదికగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధ్యక్షతన కేబుల్ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. అక్కడ నుంచే ఈ ఆదేశాలు ఇచ్చారు. పోలీస్ ఇంటలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్ర లడ్డా సహా మరికొందరు అధికారులు ఈ సమావేశంలో పాల్గొనడం అధికార దుర్వినియోగానికి నిదర్శనం. ఏపీలో రెడ్ బుక్కు రాజ్యాంగం నడుస్తుందనడానికి ఇది ప్రత్యక్ష ఉదాహరణ' అంటూ వైసీపీ చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. వైసిపి ప్రభుత్వ హయాంలో సైతం ఓ మూడు మీడియా ఛానల్ లపై ఇదేవిధంగా అనధికార ఆంక్షలు కొనసాగాయి. అయితే అప్పట్లో సదరు బాధిత మీడియా ఛానళ్లు పెద్ద యుద్ధమే చేశాయి. అయితే అధికారం ఎట్టుంటే అటువైపు మీడియా దూకడం పరిపాటిగా మారింది. అప్పట్లో బాధిత మీడియా తరఫున గొంతు చించుకున్న టిడిపి.. ఇప్పుడు అధికారంలో ఉంది. ఒకవేళ వైసీపీ ఆరోపిస్తున్నట్టు అనధికార ఆంక్షలు కొనసాగిస్తే మాత్రం అది ముమ్మాటికీ తప్పే. వైసీపీ చేసిన తప్పులకు ప్రజాక్షేత్రంలో మూల్యం చెల్లించుకుంది. ఇప్పుడు అదే తప్పు టిడిపి చేస్తే మాత్రం మూల్యం తప్పదని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

## 13 రహదారులకు 400 కోట్లు

# మంజూరు

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ఎంపి లావు కృతజ్ఞతలు



**న్యూఢిల్లీ,అక్టోబర్16(ఆంధ్రపత్రిక):** కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు బుధవారం నాడు భేటీ అయ్యారు. సీఆర్ఐఎఫ్ పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 13 రాష్ట్ర రహదారుల అభివృద్ధికి రూ. 400 కోట్లు మంజూరు చేసినందుకు ధన్యావాదాలు తెలిపారు. చిలకలూరిపేట మున్సిపాలిటీ - జాతీయ రహదారికి ఇరువైపులా కుప్పగంజి వాగు నుండి వోగేరు వాగు వరకు సుమారు 8 కి.విరీ అవుట్‌ఫాల్ డ్రైన్‌ల నిర్మాణం కోసం ప్రత్యేక గ్రాంటు విడుదల చేయాలని నితిన్ గడ్కరీని ఎంపీ లావు కృష్ణదేవరాయలు కోరారు. ఈ అభ్యర్థనకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రోడ్లు ఇవే.. దుర్గి నుండి వెల్దుర్తి రోడ్డు, పాలువాయి జంక్షన్ నుండి సత్రశాల రహదారి వయా పాశర్లపాడు, జెట్టిపాలెం రోడ్డు, మాచర్ల కొండ, గొట్టిపాళ్ల విరీదుగా సౌత్ రోడ్, కండ్లకుంట / గుడిపాటి చెరువు నుండి లోయపల్లి- లచ్చుమ్మబావి తండా రోడ్డు వరకు రోడ్డు, అలాగే గుంటూరు జిల్లాలోని గుంటూరు-నల్లపాడు రైల్వే సెక్షన్‌లో 4-లేన్ శంకర్ విలాస్ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 98 కోట్లను మంజూరు చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కారికి కృతజ్ఞతలు తెలిపారు. కొండమోడు -పేరేచర్ల జాతీయ రహదారికి రూ. 881.61 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. 49.917 కిలోవిరీటర్లు దూరం ఉన్న ఈ జాతీయ రహదారి 4లైన్ల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని ఎంపీ లావు కృష్ణదేవరాయలు తెలిపారు. ఈ జాతీయ రహదారికి అనుబంధంగా సత్తెనపల్లి, మేదికొండూరుల వద్ద రెండు బైపాస్ రోడ్లు నిర్మించనున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ విరీడియా వేదిక ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com